



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 300 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 17 జూలై 2025 పేజీలు : 12 వెల : 2/-




## మోదీ చైనా పర్యటన ఫిక్స్..

- అయిదేళ్ల తర్వాత బీజింగ్ వెళ్లనున్న ప్రధాని
- గల్వాన్ లోయ ఘటన తర్వాత దెబ్బతిన్న ఇరుదేశాల సంబంధాలు
- ఆగస్ట్ 31న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు
- హాజరుకానున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

**న్యూఢిల్లీ**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని అధికారవర్గాల సమాచారం. ఇందుకోసం ఆగస్టు లేదా సెప్టెంబర్ లో మోదీ చైనాకు వెళతారని తెలిపాయి. లడఖ్ సరిహద్దుల్లో చైన భారత సైనికుల మధ్య ఘర్షణ తర్వాత

-మిగతా 2 లో



# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

### ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

- తెలంగాణలో గోదావరి బోర్డు, ఏపీలో కృష్ణా బోర్డు
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ
- బనకచర్లపై నో డిబేట్ నాలుగు అంశాలపై కుదిరిన అంగీకారం
- ఇచ్చిపుచుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

**న్యూఢిల్లీ,**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి..

-మిగతా 2 లో

## తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

### కేసులకు భయపడేది లేనేలేదు

- వడ్డీతో సహా చెల్లించడంఖాయం
- ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితి
- కావాలనే తన పర్యటనలో రెచ్చగొట్టే చర్యలు
- చేసిన అప్పులకు చంద్రాబు లెక్కలు చెప్పాలి
- మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్

**అమరావతి,**

తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరఫున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం

-మిగతా 2 లో






## ఆర్థిక సహాయం చేయండి

- అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలి
- రెవెన్యూ లోటు భర్తీ వినతిని అంగీకరించాలి
- కింద అదనంగా రూ.10 వేల కోట్లు కేటాయించాలి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి

**న్యూఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ లోటు భర్తీ వినతిని అంగీకరించాలని కోరారు. బుధవారం

-మిగతా 2 లో



## ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

- ఎనిమిది బిల్లులను ప్రవేశపెట్టనున్న కేంద్రం..!

**న్యూఢిల్లీ,**

ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను పార్లమెంట్‌కు సమర్పించనున్నది. ఇందులో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు సంబంధించిన బిల్లు సైతం ఉన్నది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను తొలగించే ఉద్దేశం కేంద్రానికి లేదని తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన కోసం ప్రభుత్వం ప్రతి ఆరునెలలకోసారి పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన గడువు ఆగస్టు 13తో ముగియనున్నది.అలాగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వి మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు 2025, పబ్లిక్ ట్రస్ట్

-మిగతా 2 లో



## పేదరికం లేని సమాజం కోసమే పి4

- జిల్లాలో 95 వేల బంగారు కుటుంబాల గుర్తింపు
- పేదలను పైకి తీసుకుని వచ్చేలా ముందుకు రావాలి
- ధనవంతులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి
- పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులతో నాదెండ్ల సమీక్ష

**ఏలూరు**

సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికంలేని సమాజాన్ని రూపొందించాలన్నదే పీ4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు అధికారులతో ఏర్పాటు-చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమం ఉద్దేశ్యాలను తెలియజేసి, అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సమాజంలో 10 శాతంగా ఉన్న ధనవంతులు, అట్టడుగు

-మిగతా 2 లో



## నిమిష కేసులో కొత్త మలుపు

- బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు
- న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
- ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్

**న్యూఢిల్లీ -**

యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్

-మిగతా 2 లో

## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

- కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి**

మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు

-మిగతా 2 లో

## జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వండి..

- ప్రధానికి లేఖ రాసిన ఖర్గే, రాహుల్

**న్యూఢిల్లీ**

జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హోదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు

-మిగతా 2 లో



# మోదీ చైనా పర్యటన ఫిక్స్..

(మొదటి తరువాయి)

తొలిసారి ప్రధాని మోదీ చైనాలో పర్యటించనున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తియాంజిన్ సిటీలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1 తేదీ వరకు ఎస్ సీవో సమిట్ జరగనుంది. ఈ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ తరపున ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తదితరులు పాల్గొంటారు. ఈ సదస్సు సందర్భంగా జిన్ పింగ్ తో ప్రధాని మోదీ చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఇందులో పలు ద్వైపాక్షిక అంశాలతో పాటు సరిహద్దు సమస్యలపైనా చర్చించనున్నారు..తొలిసారిగా 2015లో ప్రధాని హోదాలో మోదీ తొలిసారి బీజింగ్ లో పర్యటించారు. ఆ తర్వాత కాలంలో ఇప్పటి వరకు మోదీ మొత్తం ఐదుసార్లు చైనాకు వెళ్లారు. 2020లో గల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ నెలకొంది. ఇరువైపులా సైనికులు చనిపోయారు. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుంచి ప్రధాని మోదీ చైనాలో పర్యటించలేదు. తాజాగా భారత్ చైనాల మధ్య సంబంధాలను పునరుద్ధరించేందుకు చర్చలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ బీజింగ్ కు వెళ్లారు. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాల గురించి చర్చించారు.

# ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

(మొదటి తరువాయి)

(నిబంధనల సవరణ) బిల్లు 2025, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు 2025, జియో–హెరిటేజ్ సైట్స్ అండ్ జియో–రిమైన్లు (సంరక్షణ–నిర్వహణ) బిల్లు 2025, గనులు–క్వారీలు (అభివృద్ధి–నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పరిపాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు 2025లను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని చూస్తున్నది. దాంతో పాటు గోవా రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు 2024, మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు 2025, ఆదాయపు పన్ను బిల్లు 2025 కూడా లోక్‌సభలో ఆమోదం పొందే అవకాశాలున్నాయి. ఏప్రిల్ నెలలో ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభల్లో కేంద్రం 16 బిల్లులను ఆమోదించాయి. బడ్జెట్ సమావేశాల్లో గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే, కానీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) నివేదిక సమర్పించిన తర్వాత.. వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 ఆమోదం పొందింది.

# నిమిష కేసులో కొత్త మలుపు

(మొదటి తరువాయి)

మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు–ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు–ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు–ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# పేదరికం లేని సమాజం కోసమే పి4

(మొదటి తరువాయి)

స్థాయిలో ఉన్న 20 మంది నిరుపేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు చేయూత నివ్వడమే పీ4 లక్ష్యమన్నారు. పేదలకు సేవచేద్దామని, వారి జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు సంకల్పించి సదుద్దేశ్యంతో ఉన్న ధనవంతులకు పీ4 కార్యక్రమం ఒక మంచి వేదికన్నారు. జిల్లాలో ఇంతవరకు 95 వేల మంది బంగారు కుటుంబాలను గుర్తించామని, వారిలో ఇంతవరకు 5181 కుటుంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారన్నారు. పీ4 కార్యక్రమంపై మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి లేదని, వారికి వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మార్గదర్శకులు నిధులు ఇవ్వడమే కాక పీ4 స్ఫూర్తిని అర్థం చేసుకుని బంగారుకుటుంబాలకు వారు అందించే సాయం ఏ విధంగా ఉపయోగపడుతుంది, వాటి ద్వారా ఆ కుటుంబాలు ఏ విధంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయనే తెలుసుకునేందుకు సమయాన్ని కూడా వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. బంగారు కుటుంబాలలో సమస్యలు తెలుసుకుని, ఆయా కుటుంబాలలోని పిల్లలకు విద్య, వారి జీవనోపాధికి అవసరమైన , ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆ కుటుంబం అభివృద్ధి వైపు అడుగులు వేసేలా మార్గదర్శి చేయూత అందిస్తారన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై మంచి విజన్ కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో రూపొందించిన విజన్–2020 ఫలాలను ఇప్పుడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నామని, అదేవిధంగా స్వర్ణాంధ్రప్రదేశ్??? 2047 సాధన–కై– విజన్ యాక్షన్ ఎ÷–లాన్ ను సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా మొదటి స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. పీ4 కార్యక్రమంలో మార్గదర్శకులు అందించే నిధులు, వాటి వినియోగం, బంగారుకుటు–ంబాలు అభివృద్ధి, తదితర అంశాలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, వివరాలను పీ4 వెబ్సైటు లోపొందుపరచడం జరుగుతుందన్నారు. జిల్లాలో మరింతమంది మార్గదర్శులను గుర్తించి పీ4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసి జిల్లాలో పేదరికాన్ని రూపుమాపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పీ4 కార్యక్రమంలో సర్వే నిర్వహించి 99 వేల 905 బంగారు కుటు–ంబాలను గుర్తించామని, ఇంతవరకు 129 మార్గదర్శకులు గుర్తించి 5181 కుటు–ంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారన్నారు. పీ4 కార్యక్రమంలో మార్గదర్శకులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మార్గదర్శకులకు పీ4 కార్యక్రమం స్ఫూర్తిని తెలియజెసి, వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్లు– చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా పరిషత్

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

(మొదటి తరువాయి)

నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు– పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ– ఏర్పాటు– చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ– పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ– ఏర్పాటు– చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు– తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ– ఏర్పాటు– చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ– నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు– చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే –టె–లిమెట్రీ– ఏర్పాటు–కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు– ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం– బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు– తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ–ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రనికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు– తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

(మొదటి తరువాయి)

మరో మూడేళ్లు ఉంటుందని, ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అభాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ... '18 వేల కోట్లు– ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఏం పెరిగినా ఎవరూ మాట్లాడకూడదు, పెరిగిన బ్రతుకు భారం గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. నాణ్యత లేని పనులు జరిగినా.. ఒక్క రూపాయికే భూములు ఇస్తున్నా ప్రశ్నించకూడదు. మేం మంచి జరిగేలా పీపీఏలు చేసుకున్నా.. ఇవాళ 4.60 రూపాయలకు పీపీఏ చేసుకున్నా అడగకూడదు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు, ఆగేది లేదు. చంద్రబాబు పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత అన్నీ చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఇండో సోల్ కంపెనీకి గతంలో చేవూరు, రావూరులో ఇచ్చాం. అక్కడ రైతులు సంతోషంగానే భూములు ఇచ్చారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకు ఇవ్వలేదు. అక్కడ వాళ్లకు పొగపెట్టి కరేడు పొమ్మన్నారు. రెండు పంటలు పండే భూములు ఇవ్వటానికి రైతులు ఇష్టంగా లేరు. బీపీసీఎల్ ల్యాండ్ ఇవ్వాలనుకుంటే మరోచోట ఇవ్వొచ్చు కదా. కృష్ణపట్నం పోర్టులో రామోజీరావు బంధువులకు 10 వేల ఎకరాలు భూమి ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా చాలా భూమి అందుబాటులో ఉంది. ఫ్యాక్టరీలు రావాలనా లేదా వద్దనా? మీరు ఇదంతా చేస్తున్నారు. అనేక ఫ్యాక్టరీల యాజమాన్యాలు వీరి దెబ్బకు వెళ్లిపోతున్నారు. బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి సొమ్ము చేసుకోవాలని ఇదంతా చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. గతంలో మెరుగైన పోలీసింగ్ ఉండేది. ఎవరి మీద వివక్ష చూపించకుండా సమస్యల పరిష్కారం జరిగేది. ఇవాళ పోలీస్ అధికారులు చంద్రబాబు మాట వినకపోతే.. డీజీ స్టాయి అధికారి అయినా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పీవీ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్ కుమార్, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ లాంటి అధికారులను వేధిస్తున్నారు. చాలా మంది పోలీస్ అధికారులకు అసలు పోస్టింగ్ లు లేవు. 8 మంది డీఎస్పీ లు సస్పెండ్, 80 మంది ఇన్స్పెక్టర్లు, వందల మంది కానిస్టేబుళ్లు పోస్టింగులు లేకుండా ఉన్నారు. ఏపీ డీఐజీ ఒక మాఫియా డాన్. ఒక నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడపాలన్నా ఎమ్మెల్యేకి కట్టే కప్పం కాకుండా పోలీసులు వసూలు చేస్తున్నారు. సగం వీళ్లు, మిగతా సగం పెద్దబాబు, చిన్నబాబుకు పంపిస్తున్నారు. ఇవన్నీ చూసి కొందరు ఐపీఎస్ అధికారులు రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ లాంటి యువ అధికారి వేధింపుల వల్లే రాష్ట్రాన్ని, ఉద్యోగాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డీఐజీలతో వసూళ్లు చేయించి మొత్తం తమ దగ్గరకు తెప్పించుకుంటున్నారు. చంద్రబాబు ఇన్నాళ్లు రాజకీయాలు ఎలా చేశారు?. రాజకీయ పార్టీల హక్కులు ఆయనకు తెలియవా?. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా?. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులకు గుడివాడ ఘటన అద్దం పడుతుంది. జెడ్పీ చైర్మన్ హారికపై టీడీపీ సైకోలు కర్రలతో, రాళ్ళతో దాడి చేసిన ఘటన. ఆమె చేసిన తప్పేంటి అని అడుగుతున్నా?. ఆమెపై ఎందుకు దాడి చేశారు, దుర్భాషలాడారో కూటమి నేతలు చెప్పాలి. చంద్రబాబును ప్రశ్నించే కార్యక్రమాన్ని ఏర్పాటు– చేస్తే అక్కడకు వెళ్తుంది.. తప్పేంటి?. సాయంత్రం ఐదు గంటలకు మొదలైతే 6.30 వరకు దాడి ఘటన కొనసాగింది. తిడుతూ.. కొడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# ఆర్థిక సహాయం చేయండి

(మొదటి తరువాయి)

నాడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను సిఎం చంద్రబాబు లేవనెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. 2025–26 సంవత్సరానికి గాను సాస్కి కింద అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని విన్నవించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని అభ్యర్థించారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి ఎంపిలు ఉన్నారు.

**అమరావతిలో బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్ హబ్**

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సిఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో చర్చించారు. కృష్ణా తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనలను మంత్రిత్వశాఖకు పంపినట్టు కేంద్రమంత్రికి గుర్తు చేశారు. నాగార్జునా యూనివర్శిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు అన్నారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు విఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని చంద్రబాబు కోరారు.

# మహిళలకుస్వయం ఉపాధి పథకాలు

(మొదటి తరువాయి)

తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు–, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు– చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు–ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు–న్నారు.


# జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదా ఇవ్వండి..

(మొదటి తరువాయి)

తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్టాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం జూలై 17, 2025

www.viswamvoice.com




## తొలగించిన 26 బీసీ కులాలకు న్యాయం జరగాలి

-బొక్కా ప్రసాద్



**కొత్తపేట జులై 16.విశ్వం వాయిస్ న్యూస్**..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రి మండలి తీర్మానించడంపై కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు బొక్కా ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు."తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జనాభా ప్రాతినిధ్యానికి తగ్గట్టుగా 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం.బీసీ సామాజిక, రాజకీయ శక్తి వృద్ధికి దోహదపడుతుంది. నేటికీ చేతి వృత్తులు కొనసాగిస్తూ జీవిస్తున్న బీసీ వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నాయన్నది అందరికీ తెలిసిన వాస్తవం. అలాంటి పరిస్థితుల్లో ఇటువంటి నిర్ణయాలు శుభ పరిణామంగా పరిగణించాలి" అని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీ జాబితాలో 156 కులాలు ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత అనంతరామన్ కమిషన్ సూచనల మేరకు 26 బీసీ కులాలను తొలగించి, మిగిలిన 130 కులాలతోనే జాబితాను రూపొందించారని ప్రసాద్ పేర్కొన్నారు. దీని వల్ల మిగతా 26 బీసీ కులాలు బీసీ రిజర్వేషన్లకు దూరమై తీవ్రంగా నష్టపోయినట్టు తెలిపారు. ఈ సమస్యను పలు మార్లు 26 బీసీ కుల నాయకులు ఆనాటి తెరాస ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, స్పందన లేకపోయిందని విమర్శించారు. కాగా, ఇటీవల ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సమస్యను ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు అభినందనలు తెలిపారు. 26 బీసీ కులాలను మరల బీసీ జాబితాలో చేర్చి, వారికీ కూడా ఈ రిజర్వేషన్స్ వర్తింపు చేసి రాజకీయ, సామాజిక న్యాయం చేయాలని బొక్కా ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## వెంకటేశ్వర స్వామి వారి వకుళమాత అన్నదానం భవన నిర్మాణానికి విరాళం



**కొత్తపేట ఆత్రేయపురం జూలై 16. విశ్వం వాయిస్ న్యూస్.** ప్రముక పుణ్యక్షేత్రం కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నాకు ఆకివీడు వాస్తవ్యులు కొల్లి వెంకటేశ్వరబాబు, వెంకట లక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 50,000/-రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వకుళమాత అన్నదానం భవన నిర్మాణానికి విరాళంగా సమర్పించినారు అని డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి నల్లం చక్రధరరావు తెలియజేశారు.

## ప్రతిష్టాత్మిక ఐ ఐ టి కాలేజీల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు కాట్వా అధ్వర్యంలో ఘన సత్కారం





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ నివాసం వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి కోనసీమ జిల్లా శాఖ అధ్యక్షులు మేడిచర్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకొలను తాతాజి పాల్గొన్నారు తాతాజీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరిగిన జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్షలో 82 వ ర్యాంక్ సాధించిన తోరాటి భరద్వాజ్ ను అభినందించారు అనంతరం కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు దుశ్శాలువాతో సత్కరించి భరద్వాజ్ కు లాప్ టాప్ ను బహుకరించారు సన్మాన కార్య క్రమంలో 2025 సంవత్సర సంబంధించి ఐఐటి మెయిన్స్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన మిగతా విద్యార్థులకు మెమెంటోలు అందజేసి (కాట్వా)వారు ఘనంగా సత్కరించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు - స్థానిక ఉపాధ్యాయులు ప్రముఖ పారిశ్రామికవేత్త బండి గుప్తపు పాండురంగ పాల్గొన్నారు. కార్యక్రమంలో కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెక్క మైనర్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి నందెపు శ్రీనివాస్ ఎస్వీ నాయుడు కేకేవి నాయుడు నాగిరెడ్డి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మోకాళ్ళ నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు

## -మోకాలి శాస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ ఎన్ విజయ్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

మోకాలి శాస్త్ర చికిత్సల నిపుణుడు కోనసీమ వాసుల ఆరాధ్యుడు డాక్టర్ ఎన్.విజయకుమార్ క్యాపిటల్ హాస్పిటల్ ద్వారా ఎంతోమందికి అత్యంత ఖచ్చితత్వంతో మోకాలి మార్పిడి చికిత్స చిన్నపిల్లల్లో వంకర్లు తిరిగిన కాళ్లు,చేతులు 3 వేలు కు పైబడి సర్జరీ చేసి సరి చేయడం ఆయనతోనే సాధ్యం అమలాపురంలో క్యాపిటల్ హాస్పిటల్ ను స్థాపించి ఎంతోమందికి మోకాలి శస్త్రచికిత్సలు చేసి వారికి నూతన జీవితాన్నిచ్చిన డాక్టర్ విజయకుమార్ ను స్థానికులు ఆధునిక వైద్యుడిగా కొనియాడుతున్నారు. కీళ్లు, ఎముకల వైద్యం లో ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్ ఎన్. విజయకుమార్ మోకాలి నొప్పి గురించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మోకాళ్ళ నొప్పులపట్ల అశ్రద్ధ చేయరాదని తగిన సమయంలోనే వైద్యం చేయించుకోవాలని లేకుంటే సర్జరీ కు దారితీస్తుందన్నారు. ప్రస్తుతం తుంటి,భుజము ఎముకలువిరుగుట, చిన్నపిల్లల్లో కాళ్లు చేతులు వంకర్లు తిరగటం వంటి 3 వేలు సర్జరీలతో పాటు ఇక మేము తిరగలేము,నడవలేము మంచానికే పరిమితం అనుకున్న 200 కు పైబడి మోకాలు సర్జరీలు తమ ఆసుపత్రిలో చేసి యదేచ్ఛగా నడిచేలా చేసినట్లు ఆయన తెలిపారు. కంప్యూటర్ నావిగేటెడ్ టెక్నాలజీ ద్వారా రోబోటిక్ అసిస్టెంట్ నీల్ ప్లేస్మెంట్ టెక్నాలజీ ద్వారా ప్రతిరోజు ఎంతోమందికి మోకాళ్ళ నొప్పులు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అతి తక్కువ ఖర్చుతో సరైన వైద్యం అందించడం ద్వారా వాళ్ళని తిరిగి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు.

మోకాళ్ల నొప్పులకు చాలా రకాల కారణాలు ఉన్నాయి. వాటిలో వయస్సు పెరగడం, బరువు పెరగడం, కీళ్లలో దెబ్బలు తగలడం, జాయింట్స్ ఇన్ఫెక్షన్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, లూపస్, సోరియాసిస్, థైరాయిడ్, పారా థైరాయిడ్, క్యాన్సర్, కిడ్నీ సమస్యలు, విటమిన్ డి, కాల్షియం లోపం వలన వస్తుందని అన్నారు. మనం పడుకున్నా, కూర్చున్నా, నిల్చున్నా, నడిచినా, మనకు తెలియకుండానే ఎముకలు, కీళ్ల ఆరోగ్యంగానే ఉంటే మనకు ఎలాంటి సమస్యలు ఉండవు మనకు చిన్న గాయాలు అయ్యి, కీళ్ల నొప్పులు రావడం సహజమే. అలా కాకుండా కీళ్ల నొప్పులు దీర్ఘకాలంగా ఉంటే వారు తప్పకుండా జాగ్రత్త వహించాలి. మనిషి శరీరంలో 206 ఎముకలు ఉంటాయియని శరీరానికి ఆసరాగా నిలుస్తూ కండరాలను, అవయవాలను, కీళ్లను కదలకుండా చేస్తాయి. శరీర బరువు మొత్తంలో 15% ఎముకలే. ఎముకలు మనకు శక్తిని ఇచ్చి, నిటారుగా నిలబెట్టి, శరీర నిర్మాణానికి చాలా సహాయ పడతాయి. శరీరంలోని ఎముకలు, కీళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలి. పాలకూర, బ్రకోలీ, గొడ్డు మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు వంటి ఆహార పదార్థాలు రోజూ తీసుకోవాలని విజయ్ కుమార్ చెప్పారు.రోజూ వ్యాయామం చేయడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శరీరంలో 99% కాల్షియం ఎముకల్లోనే ఉంటుందని అన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరికీ కీళ్ల నొప్పులు రావచ్చు. చిన్నపిల్లల్లో కీళ్ల నొప్పులు వస్తే డాక్టరును సంప్రదించాలి. పెద్దవారిలో కీళ్ల నొప్పులు వస్తే, దాని కారణాన్ని కనుగొని చికిత్స చేయించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్యమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువు నియంత్రణ, ధూమపానం, మద్యం మానేయడం, కీళ్లకు గాయాలు కాకుండా చూసుకోవాలని అన్నారు. కొన్ని సందర్భాల్లో కీళ్ల నొప్పులు శస్త్రచికిత్స అవసరం కావచ్చు. కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స, ఆర్థ్రోస్కోపీ, ఆర్థ్రోడెసిస్, ఆస్టెయోటమీలలో నైపుణ్యం గల, ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స చేయగల సరైన వైద్యులను సంప్రదించాలని అన్నారు. కీళ్ల నొప్పులనుండి ఉపశమనం పొందాలంటే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు,పప్పుధాన్యాలు, చేపలు, నట్స్, ఆలివ్ ఆయిల్, ఆకుకూరలు వంటివి ఆహారంలో తరచుగా తీసుకోవాలని అన్నారు. కీళ్ల నొప్పులను దూరంచేయడం కొరకు ప్రతీరోజూ సైకిల్ తొక్కడం, ఈత కొట్టడం, నడవడం, యోగా, స్ట్రెచింగ్, బరువు ఎత్తడం వంటివి చేయాలని, శారీరక బరువును తగ్గించికోవడం, రోజు వ్యాయామం చేయడం, కీళ్లను రక్షించుకోవడం, నొప్పిని తగ్గించే మందులు తీసుకోవడం చేయాలని విజయ కుమార్ తెలిపారు.కీళ్ల నొప్పులు రావడానికి చాలా కారణాలు ఉన్నాయంటూ, వయస్సు పెరగడం, బరువు పెరగడం, కీళ్లలో దెబ్బలు తగలడం, జాయింట్స్ ఇన్ఫెక్షన్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, లూపస్, సోరియాసిస్, థైరాయిడ్, పారా థైరాయిడ్, క్యాన్సర్, కిడ్నీ సమస్యలు, విటమిన్ డి, కాల్షియం లోపంవలన కీళ్ల నొప్పులు వస్తాయని అన్నారు. విటమిన్ డి అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని పాలు, పెరుగు, చీజ్, గుడ్లు, చేపలు, ఆకుకూరలు, నట్స్, విత్తనాలు. సూర్యరశ్మి ద్వారా కూడా విటమిన్ డి లభిస్తుందని తెలిపారు. కీళ్ల నొప్పులు ఉన్నవారు వ్యాయామం చేయవచ్చు. కానీ నొప్పి పెరగకుండా జాగ్రత్తగా ఉండాలి. సైకిల్ తొక్కడం, ఈత కొట్టడం, నడవడం, యోగా, స్ట్రెచింగ్, బరువు ఎత్తడం వంటివి చేయాలి. నొప్పి ఉన్నచోట వేడి లేదా చల్లని ప్యాక్ పెట్టడం, మసాజ్ చేయడం, నొప్పి నివారణ మందులు, పారాసిటమాల్, ఐబుప్రోఫెన్ వాడాలని అన్నారు.



కొన్ని సందర్భాల్లో కీళ్ల నొప్పులకు శస్త్రచికిత్స అవసరం కావచ్చు. డాక్టర్ విజయకుమార్ ఇప్పటికే వేలాది మందికి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు వందశాతం కచ్చితత్వంతో చేసారు. కాళ్లు వంకర్లు ఉన్నవారికి కూడా శస్త్రచికిత్సల ద్వారా వారికి కొత్తజీవితాన్ని ప్రసాదించారు. ప్రస్తుతం మోకాళ్ల నొప్పులకు శాస్త్ర చికిత్స ద్వారా సాధ్యం కానీ నొప్పులకు సర్జరీ ద్వారా 200 పైబడి రోగులు తన ఆసుపత్రిలో నయించేయడం జరిగిందన్నారు. దీంతో కోనసీమ నలుమూల నుండే కాక,ఉభయగోదావరి జిల్లా నుండి కూడా అత్యధిక సంఖ్యలో క్యాపిటల్ హాస్పిటల్ కు అధిక సంఖ్యలో రోగులు వైద్యం చేయించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అందుకే డాక్టర్ ఎన్.విజయకుమార్ కోనసీమ వాసుల గుండెల్లో నిలిచారు.అతితక్కువ కాలంలో తక్కువ ఖర్చుతో అత్యధిక శస్త్రచికిత్సలు చేసి ప్రజల మన్ననలు పొందారు..

## బ్రాందీ షాపులకు మున్సిపల్ రోడ్డు ఇచ్చేసారా...

-ఇరువైపుల అధికారిక బోర్డులు ఏర్పాటు చేయండి...

-కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్...



**మండపేట టౌన్...విశ్వం వాయిస్ న్యూస్...**

మండపేట మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మున్సిపల్ రిక్రియేషన్ క్లబ్ ఉన్న రహదారిలో నిత్యం మందుబాబులతో రద్దీగా ఉంటుందని సాధారణ ప్రజలు వెళ్లేందుకు వీలు లేకుండా ఉందని దీనిపై చర్యలు తీసుకోవాలని 29వ వార్డు కౌన్సిలర్ వైసిపి టౌన్ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగింది. ఎక్స్ అఫిషియో సభ్యులు గా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మున్సిపల్ రోడ్డు బ్రాందీ షాపుల నిర్వాహకులకు ఇచ్చేశామంటూ రోడ్డుకు ఇటూ అటూ నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని ఎద్దేవా చేశారు. మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెల్లవారుజామున పట్టణంలో పర్యటిస్తారని ఆ సమయంలో బ్రాందీ షాపులు తెరిచి ఉండవని దీంతో అక్కడ ఖాళీ రోడ్డు ఆయనకు కనిపిస్తుందన్నారు. ఉదయం 11 తర్వాత ఆ రోడ్డును పరిశీలించాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల మద్యం మత్తులో ఓ యువకుడు ఆ బ్రాందీ షాపులు సమీపంలోనే డ్రైన్ లో పడి మృతి చెందిన విషయం గుర్తు చేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఆ రహదారిపై ఏర్పాటు చేసిన బడ్డీలను తొలగించడం లేదని దీనికి కారణం ఏమిటో చెప్పాలని నిలదీశారు. వాహనాలు కాదు కదా నడిచి వెళ్లే వారికి కూడా దారి లేకుండా మందుబాబుల విరంగం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ రోడ్డులో నడిచి వెళ్లేందుకు వీలు లేనప్పుడు ఇక ఆ రహదారి బ్రాందీ షాపుల నిర్వాహకులకు ధారదత్తం చేయాలని ఎద్దేవా చేశారు.దీనికి కమీషనర్ ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మౌనంగా ఉండిపోయారు. ఈ సమయంలో టిడిపి కౌన్సిలర్ యారమటి గంగరాజు మాట్లాడుతూ బ్రాందీ షాపుల వల్ల రాజరత్న సెంటర్ రోడ్ లో కూడా ఇదే సమస్య ఉత్పన్నమవుతుందని ఆరోపించారు. నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడ కూడా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## నల్లమిల్లి లో స్టడీ సర్కిల్ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి డోలా


కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం మంత్రి డోల



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ నల్లమిల్లి గ్రామంలో బుధవారం అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనానికి శంకుస్థాపన చేసిన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలా శ్రీ వీరాంజనేయులు మంత్రి బాల వీరాంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థి విద్యార్థులకు స్టడీ సర్కిల్ ఏర్పాటు కు సి ఎస్ ఆర్ నిధుల నుండి 25 లక్షల రూపాయలు గ్రాండ్ విడుదల చేస్తున్నట్టుగా తెలిపారు ఈ భవనానికి అనుగుణంగా మరో హాస్టల్ భవనం నిర్మాణానికి కూడా కృషి చేస్తారని సాంఘిక మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఎంపీ హరీష్ మాధుర్ ఆముడా చైర్మన్ అల్లాడి సోంబాబు తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆర్డీవో కే మాధవి ఎంఆర్ఓ అశోక్ కుమార్ సర్పంచ్ గోకరకొండ వాసు తదితరులు పాల్గొన్నారు ఆనందరావు మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థి విద్యార్థులకు 2014- 2019 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం స్టడీ సర్కిల్ భవనాన్ని ఏర్పాటు చేయగా గత వై సి పి ప్రభుత్వం ఆ భవనాన్ని పాల డైరీ గా మార్చేయడం విడ్డూరం అంటూ ఎద్దేవా చేశారు ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏమి నెరవేర్చకుండా కాలయాపన చేసింది అంటూ మంచి కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు

## ర్యాలిలో సుపరిపాలనలో తొలి అడుగు



**కొత్తపేట ఆత్రేయపురం జూలై 16. విశ్వం వాయిస్ న్యూస్.**కూటమి ఏడాది పాలనలోనే ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి అనే రెండు అంశాల్లో ఎన్నో విజయాలు సాధించింది అని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. ఆత్రేయపురం మండలం ర్యాలిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు.వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయవరం లో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్‌బీ**

మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా మండల కేంద్రమైన రాయవరంలో బుధవారం సాయంత్రం రాయవరం ఎస్సై డి.సురేష్ బాబు ఆద్వర్యంలో పెద్దఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో పరీక్షలు నిర్వహించి, పలువురిపై కేసులు నమోదు చేసారు. కాగా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమై ఇతరుల ప్రాణాలు తీస్తే వారికి గరిష్ఠంగా 10 సంవత్సరాల వరకూ జైలు శిక్ష, అదనంగా జరిమానా సైతం విధించడం జరుగుతుందని పోలీసులు పలుమార్లు హెచ్చరిస్తున్నా , మందుబాబులు వాటిని పెడచెవిన పెడుతూ స్వయంగా ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడం లేక ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం వంటివి నిత్యకృత్యంగా మారాయి. ప్రధాన రహదారిపై వేగంగా, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ, ఇతరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నా, మైనర్ లకు వాహనాలు ఇచ్చే పెద్ద వారిపై సైతం చర్యలు తప్పవని ఎస్సై సురేష్ బాబు హెచ్చరించారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు 50,000/-రు నగదు సీల్డ్ బహుకరణ



**కొత్తపేట ఆత్రేయపురం జూలై 16.విశ్వం వాయిస్ న్యూస్.** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలోని రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు మన యువనాయకులు బండారు సంజీవ్ బహుమతులతో పాటు 50,000రు నగదు మరియు సీల్డ్ ప్రోత్సాహకంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత యువతలో టాలెంట్‌ను వెలికితీసే దిశగా ఎంతో దోహదపడతాయని యువ నాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షేమానికి కోత

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే పెట్టుబడిదారీ వ్యవస్థ మనుగడే సంక్షోభంలో పడింది. దాని నుండి బైట పడడానికి అది ఒక ద్విముఖ వ్యూహాన్ని అనుసరించింది. మొదటిది: "ఎర్ర" ప్రమాదం ముంచుకొస్తోందన్న భయాన్ని రెచ్చగొట్టింది. వాస్తవానికి అలా భయపెట్టడానికి ఎటువంటి ప్రాతిపదికా లేదు. దేశీయ కార్మికవర్గాన్ని భయోత్పాతానికి గురి చేసి వారు పెట్టుబడిదారీ వ్యవస్థకు తలవొగ్గి నడుచుకునేలా చేయడమే దీని అసలు ఉద్దేశం. ఇక రెండవది: పెట్టుబడిదారీ వ్యవస్థ బతికి బట్ట కట్టాలంటే అందుకోసం తప్పనిసరిగా కొన్ని చర్యలను చేపట్టవలసి వచ్చింది. ఆ చర్యల్లో నాలుగింటిని ఇక్కడ ప్రధానంగా పేర్కొనాలి. తమ ఆధీనంలో ఉన్న వలస దేశాలకు స్వతంత్రం ఇచ్చినట్టు ప్రకటించడం, సార్వత్రిక ఓటు హక్కును అమలు చేసి ప్రజాస్వామ్య పరిపాలనను చేపట్టడం, భారీ స్థాయిలో ఉన్న నిరుద్యోగాన్ని కీన్స్ సూచించిన విధానం అమలు ద్వారా అదుపు చేయడం (కీన్షియన్ డిమాండ్ మేనేజ్‌మెంట్ %-% ప్రభుత్వ వ్యయాన్ని భారీగా పెంచి ఉద్యోగావకాశాలు కల్పించడం, తద్వారా కొనుగోలు శక్తిని పెంచడం), ముఖ్యంగా పశ్చిమ యూరప్ దేశాల్లో సంక్షేమ రాజ్య చర్యలను అమలు చేయడం-ఇవే ఆ నాలుగు చర్యలు. ఈ చర్యలు ఎంత ప్రాధాన్యత కలిగివున్నాయంటే, వాటి ఫలితంగా ప్రజల్లో పెట్టుబడిదారీ విధానపు స్వభావమే మారిపోయిందన్న అభిప్రాయం కలిగింది. అంతకు పూర్వ ఉండిన "కొల్లగొట్టే" దోపిడీ వ్యవస్థ స్థానంలో "ప్రజా సంక్షేమాన్ని పట్టించుకునే పెట్టుబడిదారీ విధానం" వచ్చిందన్న భావన ఏర్పడింది. యుద్ధానంతరం దీర్ఘకాల వ్యవధిలో పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడింది. ద్రవ్య పెట్టుబడి ప్రధాన శక్తి అయింది. దాని ఫలితంగా ద్రవ్య పెట్టుబడి ప్రపంచవ్యాప్త సంచారం మొదలైంది. దాని పర్యవసానంగా జాతి రాజ్యాల స్వయం నిర్ణయాధికారం కుదించుకుపోయి, అన్ని చోట్లా నయా ఉదారవాద విధానాల అమలు మొదలైంది. దాంతో యుద్ధానంతరం వెంటనే చేపట్టిన చర్యలన్నింటినీ తిరగదోడడం ప్రారంభించారు. ఇప్పుడు ఆ తిరగదోడే వేగం గతంలో ఎన్నడూ లేనంతగా పుంజుకుంది. సామ్రాజ్యవాద దేశాల దన్నుతో అత్యంత దారుణంగా పాలస్తీనా జాతిని సామూహికంగా అంతం చేయడానికి ఏమాత్రమూ వెరపు లేకుండా పూనుకోవడం వలసపాలనా కాలంలో జరిగిన దారుణాలకు ఏ మాత్రమూ తీసిపోదు. నయా ఫాసిస్టు శక్తుల విజృంభణతో బూర్జువా నియంతృత్వం ప్రజానీకానికి ఉన్న ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తోంది. ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం నుంచి బైట పడడానికి 'కీన్షియన్ డిమాండ్ మేనేజ్‌మెంట్' వ్యూహం అమలు చేయగల పరిస్థితి లేదు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యమే దీనికి కారణం. ఇప్పుడు పనిగట్టుకుని అన్ని చోట్లా సంక్షేమ విధానాలనన్నింటినీ తిరగదోడుతున్నారు. తద్వారా మిగిలే ఆర్థిక వనరులను నేరుగా పెట్టుబడిదారులకు బదలాయిస్తున్నారు. లేదా సైనిక వ్యయాన్ని పెంచడానికి ఉపయోగిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన "పెద్ద, అందమైన బిల్లు" ను అమెరికాలోని ఉభయ సభలూ ఆమోదించాయి. దాంతో అది ఇప్పుడు చట్టం అయి కూర్చుంది. ఆ చట్టం సంక్షేమం మీద భారీ స్థాయిలో దాడిని తలపెట్టింది. ఆ చట్టం రానున్న పదేళ్ళ కాలంలో 4.5 లక్షల కోట్ల డాలర్ల మేరకు పన్ను రాయితీలను ప్రతిపాదించింది. దాని వలన ప్రధానంగా లబ్ధి పొందేది సంపన్నులే. దానికి తోడు సైనిక వ్యయాన్ని 15,000 కోట్ల డాలర్ల మేరకు ప్రతీ ఏడూ పెంచుతారు. సరిహద్దుల కాపలా కోసం (వలసదారుల ప్రవేశాన్ని అడ్డుకోడానికి) 12,900 కోట్ల డాలర్ల వ్యయం చేస్తారు. ఈ అదనపు ఖర్చులను చేయడానికి వైద్య సహాయం బడ్జెట్‌లో 93,000 కోట్ల డాలర్లు, పర్యావరణహిత విద్యుత్తు బడ్జెట్‌లో 48,800 కోట్ల డాలర్లు, ఆహార సబ్సిడీలలో 28,700 కోట్ల డాలర్లు కోతలు పెడతారు. వృద్ధులు, పేదలు, వికలాంగులు వంటి అత్యంత బలహీన తరగతుల ప్రజానీకపు వైద్యానికి చేసే సహాయంలో కోత పెట్టడం అంటే అత్యంత నిస్సహాయుల్ని నిర్దాక్షిణ్యంగా దెబ్బ తీయడమే. ట్రంప్ తెచ్చిన 'పెద్ద, అందమైన బిల్లు" కడు పేదలనుండి అత్యంత సంపన్నులకు సంపదను బదలాయించడం కోసమే వచ్చింది. ఐతే, పేదల సంక్షేమంలో పెట్టిన కోతలకన్నా సంపన్నులకు ఇచ్చే పన్ను రాయితీలు చాలా ఎక్కువగా ఉన్నాయి. దీని వలన అమెరికా బడ్జెట్ ద్రవ్యలోటు రానున్న పదేళ్ళలో 3.4 లక్షల కోట్ల డాలర్ల మేరకు అదనంగా పెరుగుతుంది. ఈ లోటును పూడ్చడం కోసం ప్రభుత్వం అప్పులు చేయాలి. వాటిని తీర్చడం పేరుతో పేదల సంక్షేమానికి మరిన్ని కోతలు పెడతారు. ఇదంతా ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం కోసమేనంటూ సమర్థించుకుంటున్నారు. నిజంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కోసమే అయితే, ప్రభుత్వం అప్పు చేసి తెచ్చిన ధనాన్నంతటినీ ప్రభుత్వమే ఖర్చు చెయ్యాలి. కాని ఆ సంపదనంతటినీ ధనవంతుల చేతుల్లో పెడుతోంది. అంటే కొనుగోలు శక్తిని ధనవంతులకు పెంచుతోంది. దాని ప్రభావంతో ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం అనేది జరగదు. ఎందుకంటే ఆ ధనవంతులు అదనంగా కొనుగోలు చేసేది ఏమీ ఉండదు. ఇదంతా ఆ సంపన్నులను మరింత సంతృప్తి పరచడం కోసమే జరుగుతోంది. ఇక్కడ ఒక సందేహం తలెత్తుతుంది. ద్రవ్య పెట్టుబడికి భారీ బడ్జెట్ లోటు ఉండడం అనేది ఏమాత్రమూ అంగీకారం కాదు. ఒకవేళ భారీ లోటు ద్వారా సంపన్నులకు ధనాన్ని బదలాయించినా, బడ్జెట్ లోటు పెరగడం ద్రవ్య పెట్టుబడికి నచ్చదు. మాజీ బ్రిటిష్ ప్రధాని లిజ్ ట్రస్ ఇదే పద్ధతిని అమలు చేయడానికి పూనుకున్నారు. అప్పుడు ఎంత ఎక్కువ వ్యతిరేకత వచ్చిందంటే బ్రిటిష్ పౌండు విలువ అమాంతం పడిపోయి, లిజ్ ట్రస్ రాజీనామా చేయవలసి వచ్చింది. బ్రిటన్ చరిత్రలోనే అత్యంత తక్కువ కాలం ప్రధానిగా ఉన్న వ్యక్తిగా ఆమె చరిత్ర పుటల్లోకెక్కారు. 50 రోజులకు మించి ఆమె పదవిలో కొనసాగలేకపోయారు. అటువంటప్పుడు అదే ద్రవ్య పెట్టుబడి డొనాల్డ్ ట్రంప్‌ను మాత్రం ఎందుకు కొనసాగనిస్తుంది? ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి బడ్జెట్ లోటును భారీగా పెంచడానికి ట్రంప్‌ను అనుమతిస్తుందా అన్నది ప్రశ్న. బడ్జెట్ లోటును ఇంకా తగ్గించమని పట్టుబడుతుందా? సంపన్నులకు అందించే తాయిలాలలో కోతలు పెట్టమని కోరకపోవచ్చు కాని పేదల సంక్షేమానికి చేసే ఖర్చులో మరింత కోత పెట్టమని పట్టుబట్టవచ్చు. ఐతే అమెరికన్ డాలర్ ప్రస్తుతం చెలాయిస్తున్న ఆధిపత్యం కారణంగా ట్రంప్‌కు కొంత వెసులుబాటు ఉండవచ్చు. ఈ మాదిరి వెసులుబాటు బ్రిటిష్ పౌండుకు లేదు. ప్రపంచ సంపదలో ఎక్కువ భాగాన్ని తమ చెప్పుచేతల్లో ఉంచుకున్నవారు ఇప్పటికీ డాలర్ అంటే బంగారంతో దాదాపు సమానమే అని భావిస్తున్నారు. ఇటువంటి సదుపాయం లిజ్ ట్రస్‌కు లేకపోయింది. ఇప్పుడు అమెరికాలో సంక్షేమ పద్దులకు మొదలైన కోతలు త్వరలోనే సంపన్న పెట్టుబడిదారీ దేశాలన్నింటికీ వ్యాపిస్తాయి. జూన్ 24, 25 తేదీలలో ది హేగ్ లో జరిగిన నాటో దేశాల శిఖరాగ్ర సమావేశంలో 2035 నాటికి నాటో సభ్య దేశాలన్నీ తమ జిడిపిలో 5 శాతం సైనిక వ్యయానికి కేటాయించాలని తీర్మానించాయి.

# ట్రంప్ కొత్త ఎత్తు..



మరో యాభైరోజుల్లోగా ఉక్రెయిన్‌మీద దాడులు ఆపనిపక్షంలో భారీ సుంకాలతో ఊపిరాడనివ్వబోనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మహా గట్టిగా హెచ్చరించారు. మరో నెలన్నరపాటు ఎంచక్కా ఉక్రెయిన్‌ను బాదేసుకోవచ్చునని పుతిన్‌కు ట్రంప్ అవకాశమిచ్చారంటూ కొందరు దీనిని నిర్వచిస్తున్నారు. గడువు తరువాత రష్యాకు ఏమి జరగబోతున్నదో అటుంచితే, ఈ వేసవి నెలలను చక్కగా వాడుకొని భయానక దాడులతో పుతిన్ కోరుకుంటున్న ఉక్రెయిన్ ప్రాంతాలను ఆక్రమించుకోవడానికే ట్రంప్ ఈ అవకాశం ఇచ్చారని వారి వాదన. గడువులోగా రష్యా తన యుద్ధాన్ని ఆపనిపక్షంలో మహా అయితే ఐదువందలశాతం సుంకాలతో రష్యాను ట్రంప్ శిక్షిస్తారంతే. రష్యానుంచి దిగుమతులు చేసుకొనే దేశాలు కూడా ట్రంప్ ఆగ్రహానికి అంతే స్థాయిలో బలికావాల్సి రావచ్చు. అంతవరకూ ఉక్రెయిన్ పౌరుల మీద యధేచ్ఛగా దాడులు చేసుకోవచ్చునని ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా రష్యాకు అనిపిస్తున్నది. మాకే హెచ్చరికలు చేస్తావా అంటూ రష్యా పెద్దలు ఆగ్రహాన్ని నటిస్తున్నా, లోలోపల సంతోషిస్తున్నారట. ట్రంప్ తలుచుకుంటే ఈ హెచ్చరికలు చేసిన క్షణం నుంచే ఆంక్షలు అమలుచేయవచ్చును, సుంకాలు వెయ్యిరెట్లు విధించవచ్చును. కానీ, ఉక్రెయిన్‌కు మూడుదిక్కుల్లో ఉన్న కీలకప్రాంతాలు కొన్నింటిని రష్యా గెలుచుకొనేందుకు ఈ గడువు ఉపకరిస్తుంది. ఇప్పటికే రష్యామీద అత్యధికస్థాయి ఆంక్షలున్నందున, ట్రంప్ కొత్తగా దాని పీకనొక్కేదేమీ ఉండదు. ఆంక్షలతో రష్యాను దారికితేవడం అసాధ్యమన్నది కూడా ఇప్పటికే రుజువైంది. ఎన్ని ఆంక్షలున్నా చక్కగా చమురు అమ్ముకొని బతుకుతోంది, యుద్ధం బలంగా సాగిస్తోంది. ఒకవేళ ఈ యాభైరోజుల గడువులోగా పుతిన్ అనుకున్నది చేయలేనిపక్షంలో, దానిని సడలించడానికీ, పెంచడానికీ ట్రంప్ సిద్ధంగా ఉంటారని గిట్టనివాళ్ళ వాదన. గడువు సంగతి అటుంచితే, పేట్రియాటిక్ వ్యవస్థ సహా అధునాతన ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందివ్వాలన్న ట్రంప్ నిర్ణయం మాస్కోను ఇబ్బందుల్లో పడవేసేదే. రోజూ రాజధాని సహా ఉక్రెయిన్ నగరాలను దాడులతో దడదడలాడిస్తున్న రష్యాకు ఇకపై అది సులభం కాబోదు. ట్రంప్ నిజంగా శాంతిని కోరుకోవడం లేదని, పైకి అలా మాట్లాడుతూ, యుద్ధాన్ని కొనసాగించదల్చుకున్నాడని రష్యా నాయకులు ఘాటుగా విమర్శలు చేస్తున్నది అందుకే. ఉక్రెయిన్‌కు నిరవధికంగా ఆయుధాలు అందిస్తే, ఎట్టకేలకు మాస్కో దిగివస్తుందన్న భ్రమతో మూడున్నరేళ్ళు బైడెన్ వ్యవహరించారని, ఇప్పుడు ట్రంప్ కూడా అదేబాటలో నడుస్తున్నాడని రష్యా నాయకుల విమర్శ. కానీ, రోజూ వందలాది మిసైల్, డ్రోన్‌దాడులను ఎదుర్కొంటున్న ఉక్రెయిన్‌కు క్షిపణి రక్షణవ్యవస్థలు అందినందువల్ల కాస్త ఊపిరితీసుకోగలుగుతుంది. మూడువందల కిలోమీటర్ల వరకూ ప్రయాణించగలిగే మిసైళ్ళ వాడకానికి కూడా ట్రంప్ అనుమతించినపక్షంలో రష్యా సైనిక స్థావరాలకు, ఆయుధాగారాలకు భారీ నష్టాలు జరగవచ్చు. ఇప్పుడు దాదాపు పదిబిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను నాటో దేశాలకు విక్రయించి, ఉక్రెయిన్‌కు అందించడం ద్వారా ట్రంప్ తన చేతికి మట్టి అంటకుండా జాగ్రత్తపడ్డారు. నేరుగా ఆయుధాలు అమ్మకుండా, రాబోయే నోబెల్‌కు ఇలా అడ్డం లేకుండా చూసుకుంటున్నారన్న ఆక్షేపణలను అటుంచితే, ఒకపక్క రష్యాకు నెలన్నర గడువు ఇవ్వడం, మరోపక్క పాశ్చాత్య దేశాలతో ఆయుధ వ్యాపారం చేసి ఖజానాను నింపుకోవడం ద్వారా ట్రంప్ కొత్త వ్యూహానికి దారులు తెరిచారు. యుద్ధానికి కారకుడివి నువ్వేనంటూ గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడిని తీవ్రంగా తప్పుబట్టి, ఓవల్ ఆఫీసులో కూడా ఘోరంగా అవమానించిన ట్రంప్ పుతిన్ విషయంలో మాత్రం స్పష్టమైన సానుకూలతతో వ్యవహరిస్తూ వచ్చారు. తాను అధికారంలోకి వచ్చిన ఇరవైనాలుగుగంటల్లోనే ఈ యుద్ధాన్ని ఆపేయగలనని నమ్మిన ట్రంప్‌కు పుతిన్ ఎంతకూ లొంగిరావడం లేదు. కనీసం అరడజను సార్లు గట్టి ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. ఇది ట్రంప్‌కు అవమానాన్ని కలిగించివుండవచ్చు. ఇప్పుడు ఉద్రిక్తతలను పెంచి, ఉపశమనాన్ని సాధించగలనని ఆయన నమ్ముతున్నట్టు ఉంది. ఈ ఎత్తుగడ ఫలిస్తే నోబెల్‌శాంతి దక్కవచ్చునన్న ఆశ ఆయనలో ఉన్నా కూడా తప్పులేదు.

# విదేశీ వైద్యవిద్యార్థుల సమస్యలకు పరిష్కారమెప్పుడు?



విదేశాలలో వైద్య విద్యను పూర్తి చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు జూలై ఒకటి నుంచి ఉద్యమ బాట పట్టారు. వీరి సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు జోక్యం చేసుకోలేదు. వైద్య విద్య పర్యవేక్షణ, నియంత్రణ సంస్థలైన నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ), రాష్ట్రంలోని మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ) సమస్యను పరిష్కరిస్తామంటూనే జాప్యం చేస్తున్నాయి. ఇప్పటికే 13 నెలల విలువైన సమయం వృథా అయిందని, నీట్ పీజీ పరీక్ష అర్హత కోల్పోతున్నామంటూ ఈ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో ఏటా 14 లక్షల మందికి పైగా విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'నీట్' పరీక్ష రాస్తున్నారు. అయితే దేశంలో 1,18,000 సీట్లు మాత్రమే ఉన్నందువల్ల కొంతమంది సీటు సంపాదించలేకపోతున్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలో 'బి' కేటగిరీ సీట్లు తక్కువగా ఉండి, ఫీజులు చాలా ఎక్కువగా ఉండటంతో అనేక మంది విద్యార్థులు వైద్యవిద్య అభ్యసించేందుకు రష్యా, ఉక్రెయిన్, చైనా, ఫిలిప్పీన్స్, జమైకా, కజికిస్థాన్ వంటి విదేశాలకు వెడుతున్నారు. ఇందుకు కూడా 'నీట్'లో తప్పక క్వాలిఫై అయి ఉండాలనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం విధించింది. కొందరు బ్యాంకు రుణాలతో, మరికొందరు ఆస్తులు తాకట్టుపెట్టి ప్రైవేటు రుణాలు తీసుకొని విదేశాలకు వెడుతున్నారు. విదేశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ద్వారా 'ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్' (ఎఫ్ఎంజీ) పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో 15 నుంచి 20 శాతం మించి విదేశీ వైద్యవిద్యార్థులు ఉత్తీర్ణులైన సందర్భాలు లేవు. కేంద్ర ప్రభుత్వం ఫైనల్ ఇయర్ పరీక్షకు బదులు స్వదేశీ, విదేశీ విద్యార్థులకు ఒకే పరీక్ష 'ఎగ్జిట్ ఎగ్జామ్' పెట్టాలని 'నేషనల్ మెడికల్ కమిషన్' సూచించినా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వంటి వైద్య వృత్తి సంస్థలు, దాఖలు అయిన కొన్ని వ్యాజ్యాల వల్ల ఆ నిర్ణయం ఇంతవరకు అమలు కాలేదు. 'కరోనా' మహమ్మారితో విదేశీ వైద్య విద్యార్థులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వదేశానికి రప్పించాయి. ఆ తర్వాత కరోనా తగ్గినా వారిని తిరిగి వెళ్ళమని మన దేశం ప్రకటించలేదు. అయితే కొందరు మళ్లీ ఆయా దేశాలకు వెళ్లి మరో సంవత్సరం అదనంగా ఫీజులు చెల్లించి ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసి వచ్చారు. మరికొందరు ఆన్‌లైన్‌లో పూర్తి చేశారు. ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లలో పూర్తి చేసినవారు ఎఫ్ఎంజీ పరీక్ష రాసి, పాసైనా కూడా తిప్పలు తప్పడం లేదు. 2023లో రాష్ట్రాల కౌన్సిళ్లకు ఎన్ఎంసీ కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత కూడా మరికొన్ని ఆదేశాలను జారీ చేసింది. వీటిలో ఏ ఆదేశాలను అమలు చేయాలి? ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాల మెడికల్ కౌన్సిళ్లు అమలు జరిపిన ఆదేశాల మాటేమిటి? ఏ ఆదేశాలు అయినా తూ.చా. తప్పక పాటించాలా? ఏమైనా మార్పులు చేసుకోవచ్చా? అన్నది స్పష్టం చేయలేదు. అందువల్ల రాష్ట్రాల మెడికల్ కౌన్సిళ్లలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్ని రాష్ట్రాలు ఎఫ్ఎంజీ పరీక్ష పాస్ అయిన వారందరికీ ఒకే సంవత్సరం ఇంటర్న్‌షిప్ కేటాయించాయి. ఆంధ్రప్రదేశ్ మాత్రం ఎన్ఎంసీ రూల్స్ తూ.చా. తప్పక పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలకు ఆరుగురు నామినేటెడ్ సభ్యులతో మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు అయి, ఎఫ్ఎంజీ విద్యార్థులపై దృష్టి సారించి, ప్రత్యేక కమిటీని కూడా వేశారు. కమిటీ కూడా ఎన్ఎంసీ నిబంధనలు అంటూ ఒక సంవత్సరం, రెండేళ్లు, మూడేళ్ల క్లర్క్‌షిప్, ఇంటర్న్‌షిప్ అంటూ ప్రతిపాదించింది. దీంతో తమకు అనుకూల నిర్ణయం వస్తుందని ఆశించిన విద్యార్థులకు తీవ్ర నిరాశ ఎదురయ్యింది. కరోనా సమయంలో విదేశీ విద్యార్థులకు లాగానే, మన దేశంలోని వైద్య విద్యార్థులకు కొన్ని నెలల పాటు ఆన్‌లైన్ విధానంలో క్లాసులు జరిగాయి. అయితే పరీక్షలు లేటుగా నిర్వహించినందున ఆ సమయం కాంపన్సేట్ చేశారని అంటున్నారు. విదేశీ వైద్యవిద్యార్థులు కొందరు ఆ దేశాల వైద్య కళాశాలల నుంచి కాంపన్సేట్ సర్టిఫికెట్లు తీసుకువచ్చినా, వాటిపై ఏపీ మెడికల్ కౌన్సిల్ వివిధ రకాల అభ్యంతరాలను వ్యక్తంచేస్తూ ఆమోదించడం లేదు. విదేశీ వైద్య విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించి విలువైన సమయాన్ని కాపాడాలని ఇప్పటికే ఐఎంఏ, ప్రైవేట్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ (అప్నా) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కరోనా కారణంగా విదేశీ వైద్య కళాశాలలో కొందరు ఆన్‌లైన్ విధానంలో ఫైనల్ ఇయర్, ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేశారు. పాసైన వారికి ఆ కళాశాలలు డిగ్రీ సర్టిఫికెట్స్ ఇచ్చాయి. అలా ఆన్‌లైన్ విధానం ద్వారా చేసిన వారికి మన దేశంలో కరోనా సమయంలో రెండు సంవత్సరాలు మళ్లీ క్లర్క్‌షిప్, తర్వాత ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ అంటే అప్పటికే ఆరున్నర ఏళ్లు చదివిన విద్యార్థులు మరో రెండు లేదా మూడేళ్లు చదవాల్సి వస్తే 8 నుంచి 9 ఏళ్ల టైం పడుతుందని వారిలో ఆందోళన వ్యక్తం అవుతోంది. క్లర్క్‌షిప్ చేసే విదేశీ వైద్య విద్యార్థుల నుంచి నెలకు 5 వేలు లేదా ఆ లోపు ఫీజులు కూడా కళాశాలలు తీసుకోవచ్చు అని ఎన్ఎంసీ ఆదేశాలలో పేర్కొంది. 'మూలిగే నక్క మీద తాటిపండు పడింది' అన్న చందంగా అసలే వారు ఆర్థిక సంక్షోభంలో ఉంటే మళ్లీ ఈ ఫీజులు ఏమిటని ఆవేదన వ్యక్తం అవుతోంది. వీరి పరిస్థితి ఇలా ఉంటే... ఇంకా ఎఫ్ఎంజీ పరీక్ష పాస్ కాని 80 నుంచి 85శాతం విద్యార్థుల పరిస్థితి ఏమిటని... అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇక బ్యాంకుల్లో విద్యా రుణాలు తీసుకున్న వారిని రీపేమెంట్ చేయమని బ్యాంకులు వేధిస్తున్నాయి. ప్రైవేట్‌గా అధిక వడ్డీకి తెచ్చి ఫీజులు కట్టిన వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో ఎటూ పాలుపోని స్థితిలో ఆ విద్యార్థులు ధర్నాకు దిగారు. వారి ఆందోళనను, భవిష్యత్తును, ఆర్థిక, మానసిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించవలసిన అవసరం ఉంది. ఏపీఎంసీ కమిటీ తీసుకున్న నిర్ణయాలు ఎన్ఎంసీకి ఆమోదం కోసం పంపితే స్పందన కరువైంది. ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడో అర్థం కావడం లేదు.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ

-వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తు నాశనం
-పీ.డి.ఎస్.యూ ఆధ్వర్యం తల్లిదండ్రులుతో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన
-ధర్నా ఏ.ఓ ఝాన్సీ కి వినతి పత్రం




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**రామచంద్రపురం ఆర్డీఓ కార్యాలయం వద్ద పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లితండ్రులుతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీ డీఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ఆర్టీఈ 12(1)(సి)) కింద ప్రభుత్వ ఖర్చుతో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులపై ప్రభుత్వం ఘోరమైన నిర్లక్ష్యం చూపుతోందన్నారు.గత ప్రభుత్వం,నేడు కూటమి ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయకపోవడం వల్ల తల్లిదండ్రులు, విద్యార్థులు అవమానాలను ఎదుర్కొంటున్నారు. రామచంద్రపురం, మండపేట,రాయవరం, గంగవరం, కాజులూరు, కపిలేశ్వరపురం మండలల్లో లక్షల్లో ఫీజులు బకాయిలుగా ఉండటంతో స్కూళ్లు విద్యార్థులను తరచూ తరగతుల నుంచి బయటకు పంపిస్తున్నాయి.విద్యే తమకు జీవిత సాధనమని ఆశతో ఆర్టీఈ ద్వారా చేరిన పేదల పిల్లలు ఇప్పుడు నిరాశలో మునిగిపోతున్నారు.ప్రైవేట్ స్కూళ్ల దౌర్జన్యాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వం చేతులు పైకి ఎత్తేచింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 97 వేల మంది విద్యార్థులు ఈ పథకానికి లోబడి ఉన్నా,ట్యూషన్ ఫీజులు ప్రతి విద్యార్థికి 8 వేల రూపాయలు బకాయిలు విడుదల చేయలేదు అన్నారు.ఒకే స్కూల్‌లోనే రూ.6 నుంచి రూ.8 వేల వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయంటే, రాష్ట్ర స్థాయిలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అంతే కాకుండా కూటమి తెలుగు దేశం ప్రభుత్వం ఆర్టీఈ 12(1)(సి) ద్వారా కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన ఎస్.సి,ఎస్.టీ, బిసి,ఒసి,మైనారిటీ, వికలాంగులు, అనాథ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని నేరుగా స్కూల్ వారి బ్యాంకు ఖాతాకు ఎనిమిది వేల రూపాయలు జమా చేస్తామని కూటమి ప్రభుత్వం జిఓ 9ను తెచ్చిందని, తల్లికి వందనం పథకాన్ని ఉచిత సీట్లు పొందిన విద్యార్థులకు హోల్డ్ లో పెట్టింది. కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు వసూలు చేస్తున్నారు.యాక్టివిటీస్, క్యాపిటేషన్,ఇతర ఫీజులు కట్టాలని లేనిపక్షంలో స్కూల్ కి రావద్దని, ఆటల్లో ఉండరాదని, మధ్యాహ్నం రెండు గంటలు లోపు స్కూల్ నుండి తీసుకుని పోవాలని తల్లి దండ్రులు మీద ఒత్తిడి చేస్తున్నారరన్నారు. ఆర్టీఈ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు మీద వివక్షత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీఈ కింద చదువుతున్న విద్యార్థుల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని,విద్యార్థులపై జోక్యం చేసుకుంటున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పేద విద్యార్థుల హక్కులను కాలరాసే ప్రభుత్వ వైఖరి తక్షణమే మారాలని డిమాండ్ చేశారు. రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా తూర్పు గోదావరి జిల్లా నాయకులు పీ.వై ఎల్ వి.భీమా శంకరం, అంబటి కృష్ణ,కె.శివ,వి. నాగరాజు, కె.నవీన్,కె.రవి, కె.సురేష్, ఎం.సూరిబాబు. ఎం.నానాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU) రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ 9603764003

## భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలను పెంచుతూ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు



**కొత్తపేట ఆత్రేయపురం జూలై 16 విశ్వం వాయిస్ న్యూస్.**
వాడపల్లి క్షేత్రంలో సౌకర్యాల మెరుగుదల క్యూలైన్లు,లడ్డు కౌంటర్లు, మెడికల్ క్యాంపులు పెంపు కోనసీమ తిరుమలగా ప్రఖ్యాతిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలను పెంచుతూ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో అనేక చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లు పెంచడంతోపాటు ప్రవేశ ద్వారాల వద్ద వెడల్పాటి మార్గాలను ఏర్పాటు చేయుటకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న లడ్డు కౌంటర్లు అదనంగా మరికొన్ని కౌంటర్లను పెంచనున్నారు. మెడికల్ క్యాంపులను సైతం అధిక సంఖ్యలో వచ్చే భక్తుల కొరకు అందుబాటులో ఉంచారు. సదరు ఏర్పాట్లను ఎమ్మార్వో రాజేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర రావు, ముదునూరి వెంకటరాజు బుధవారం పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు.

## తాడిపల్లి గ్రామంలో 428 మందికి టిభి కళ్ళే పరీక్ష



**రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :-**తాడిపల్లి గ్రామంలో టిభి వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించి 428 మందికి టిభి కళ్ళే పరీక్షలు చేశారు.అదేవిదంగా డెంగ్యూ వ్యాధి నివారణ మాసోత్సవాలు భాగంగా గ్రామంలో ప్రజలు ఈ వ్యాధికి గురి కాకుండా అవగాహన నిమిత్తం ర్యాలీ చేశారు.అయితే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీటీసీ రెడ్నం సతీష్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణ మన చేతుల్లోనే ఉందని,చుట్టుపక్కల వారం పై నిల్వ ఉన్న నీటిని గుర్తించి వాటిని తొలగించాలని అలానే పరిసరాల్లో వృధా వస్తువులను తీసివేసి శు భ్రంగా ఉంచుకోవాలన్నారు.అలాగే ఇంట్లో ఉన్న నీటి తొట్టెలు మీద,ట్యాంకులు మీద,నీటి సంపులు మీద మూతలు కచ్చితంగా అమర్చాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి పై వెల్ల పీహెచ్ ఆరోగ్య సిబ్బంది మరియు పంచాయితీ సిబ్బంది ప్రత్యేక అవగాహన తాడిపల్లి గ్రామ ప్రజలుకి కల్పించాలని తెలియజేశారు.102 లేదా అంత కంటే ఎక్కువ జ్వరము,తలనొప్పి,కీళ్ళు, కండరాలు నొప్పులు, వణుకు,బలహీనత, అలసట,చర్మం పై ఎర్రటి దద్దుర్లు వంటివి డెంగ్యూ వ్యాధి లక్షణాలుగా గుర్తించి వారిని మన సమీప ఆరోగ్య కేంద్రం అయిన వెల్ల పీహెచ్ కి తగిన చికిత్స కొరకు తీసుకుని వెళ్ళాలి అని తెలియజేశారు.అక్కడ రక్త పరీక్ష ఎలిసా ద్వారా డెంగ్యూ వ్యాధి ఉందో లేదో తెలుసుకోవచ్చు అని ఈ విధంగా డెంగ్యూ వ్యాధిని పూర్తిగా తరిమి కొట్టొచ్చు అని ఎంపీటీసీ రెడ్నం సతీష్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్ల పీహెచ్ వైద్య అధికారి డాక్టర్ స్వాతి భవాని, మాజీ కోపరేటివ్ త్రీ మెన్ కమిటీ చైర్మన్ పిల్లి బాలసుబ్రమణ్యం,ఎమ్ఎల్ఎచ్ పి దివ్య,ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ...

**సభను విజయవంతం చేయండి**
**ఎమ్మెల్సీ తోట పిలుపు**



**మండపేట టౌన్...విశ్వం వాయిస్ న్యూస్...**
బాబు ష్యూరిటీ ... మోసం గ్యారెంటీ నవావేశం ఈనెల 18 న నిర్వహిస్తున్నట్లు మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ ఈ నెల18 శు క్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు సూర్య కన్వెన్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు.ముఖ్య అతిథులుగా శాసనమండలి ప్రతిపక్ష నేత పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గాల పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, జిల్లా పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి లు హాజరు అవుతారని పేర్కొన్నారు. వైసిపిపార్టీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల మరియు గ్రామ ప్రెసిడెంట్స్, కమిటీ మెంబర్లు, వివిధ విభాగాల నాయకులు, బూత్ కమిటీ మెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు సుపరిపాలన

-ఏడాది సుపరిపాలన కార్యక్రమలో
రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి సుభాష్,
ఎంపీ గంటి హరీష్ మాధుర్



**విశ్వం వాయిస్ కాజులూరు**
రాష్ట్రంలో మెరుగైన సమాజం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేద ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పదంలో పయనిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ లు పేర్కొన్నారు. అపార అనుభవశాలి, గొప్ప విజనరీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ అభివృద్ధి సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యత నిస్తున్నామని అన్నారు. కాకినాడ జిల్లా కాజులూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళు తున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నవ్యాంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు, ఒకపక్క ప్రభుత్వ నియామకాలు, మరోపక్క ప్రైవేట్ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి నూతన పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే సుమారు పది లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి తద్వారా ఉద్యోగ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు వింటూ వారి అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చావ్వాకుల నారాయణమూర్తి, క్లస్టర్ వనుం వీరబ్రహ్మం, సలాది సాయిబాబు, పలివెల రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు చీకట్ల సూరిబాబు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుబ్బల నాగేంద్రకుమార్, వెలుగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి, పలువురు కూటమి పార్టీ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక చేయూత జీవన్ కుటుంబానికి ప్రజల సాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే



**కొత్తపేట ఆలమూరు జూలై 16.విశ్వం వాయిస్ న్యూస్.**
గత నెల కోదాడ వద్ద జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ సుంకర బ్లెస్సన్ జీవన్ కుటుంబ సభ్యులకు మండల కేంద్రంలోని జీవన్ నివాసం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆర్థిక చేయూత అందజేశారు. దీని నిమిత్తం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రోత్సాలంతో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు సూచనలతో డిఎస్పి సుంకర మురళీమోహన్, సీఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్సై జి.నరేష్ సహాయ సహకారాలతో మండల నాయకులు, ప్రజలు అందరి నుంచి సేకరించిన నగదు 4,50,000 రూపాయలు జీవన్ తల్లికి ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా అందజేశారు.పోలీస్ వారి సేవలను గుర్తించి ప్రజలు, నాయకులు చేస్తున్న ఇటువంటి చేయూత కార్యక్రమాలు మున్ముందు నిరాటంకంగా కొనసాగించాలని ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, మాజీ జెడ్పిటిసి రామానుజుల శేషగిరిరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఈదల నల్ల బాబు, మాజీ సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో న్యాయవాదులు బైక్ ర్యాలి




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**
రామచంద్రపురం మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మధ్య వర్తిత్వం మేలు అంటూ మోటార్ సైకిల్ ర్యాలీ లోక్ అదాలత్ ఛైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ చేయదగ్గ కేసుల్లో కక్షిదారులు వ్యయ ప్రయాసలకు లోను కాకుండా వారికి రాజీమార్గమే రాజమార్గం అని మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం అవుతాయని అన్నారు. కక్షిదారులు పట్టుదలకు పోకుండా మంచి ఆలోచన చేసినట్లయితే సత్వరమే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిపి. లకానీ పద్మ కమల కుమారి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరహనరసింహమూర్తి, స్పోర్ట్స్ సెక్రటరీ సాదే నారాయణరావు,మాజీ ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, మధ్యవర్తత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులు దొమ్మలపాటి సత్యనారాయణ, ఒకేవీ సత్యవాణి,బండి శ్రీనివాస్,సన్నపు బాలసుబ్రహ్మణ్య కుమారస్వామి, సీనియర్ న్యాయవాదులు ఆర్ఆర్ కె,పి.జానకి,నీలం మధుసూదన్ రావు, కటకం అబ్బురామ్,పిల్లా పృధ్వి రామయ్య,లోక్ అదాలత్ సిబ్బంది గోపికృష్ణ, పి.ఎల్.వీలు,తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ లు ఎన్నికల విధులు బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలి...


**తహసిల్దార్ తేజేశ్వరరావు...**



**మండపేట టౌన్..విశ్వం వాయిస్ న్యూస్...**
మండపేట అసెంబ్లీ నియోజకవర్గం (48) ఓటర్ నమోదు అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలక్టర్ పి.కృష్ణమూర్తి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం బుధవారం 16-7-2025 న ఆయన ఆదేశాలు మేరకు మండపేట ఎంపీడీవో కార్యాలయంలో మండపేట రూరల్ లో ఉన్న 1 నుండి 45 వరకు గల పోలింగ్ స్టేషన్ లకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు సహాయ ఓటరు నమోదు అధికారి మరియు మండపేట తహసిల్దార్ పి తేజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. న్యూఢిల్లీ వెళ్ళి శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ ఏడిద సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నాగం నాగ శివ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులలో సహాయ ఓటరు నమోదు అధికారి మరియు మండపేట తహసిల్దార్ పి తేజేశ్వరరావు ఎన్నికల చట్టలు గురించి, సెక్షన్ల గురించి బూత్ లెవెల్ అధికారులకు క్లుప్తంగా వివరించారు.బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలు, ఫారంలపై శిక్షణ ఇచ్చారు. ఎన్నికల కమీషన్ ఏర్పాటు చేసిన గూగుల్ లింక్ ద్వారా పరీక్షలు నిర్వహించి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు తదుపరి ప్రతిజ్ఞ చేయించారు. రూరల్ మండలాల్లో శిక్షణ పూర్తి కాని బూత్ లెవెల్ అధికారులకు గురువారం 17న ఎంపిడివో కార్యాలయంలోనే శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాహసీల్దార్ పి. ఎ. మెహర్ బాబా, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, 1నుండి 45 వరకూ ఉన్న పోలింగ్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.


## భట్టిప్రోలు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులుగా జంగం వాసు

**-ఘనంగా సన్మానించిన వైసీపీ నేతలు**



**భట్టిప్రోలు విశ్వం వాయిస్ న్యూస్ :-**
భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వేమవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జంగం వాసు కు భట్టిప్రోలు మండలం వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వైఎస్ఆర్సిపి శ్రేణులు జంగం వాసు ను వేమవరం గ్రామ వైసీపీ శ్రేణులు ఘనంగా చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యన్నం సురేష్,కనపర్తి సుమంత్, కౌశిక్,యలవర్తి ప్రవీణ్, కార్తీక్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఇబ్రహీం కు ఎమ్మెల్యే అభినందనలు



**మండపేట టౌన్...విశ్వం వాయిస్ న్యూస్...**
టిడిపి కి చెందిన షేక్ ఇబ్రహీం మండపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ లుఆయన్ని అభినందించారు. మండపేట టిడిపి కార్యాలయంలో టీడీపీ మైనార్టీ నాయకులు సల్మాన్ హుస్సేన్ ఆధ్వర్యంలో షేక్ ఇబ్రహీం అక్కడికి చేరుకొని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కు రుణ పడి ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఛైర్మన్ లు ఇబ్రహీం ను సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎండి కరీం , ఎండి అతవూర్ రెహమాన్ అల్తాఫ్, మెకానిక్ కరీం, సలీం, జొన్నపల్లి సూర్యారావు, గడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పరిధిలో 18వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయము

రామచంద్రపురం ఎలక్ట్రికల్ డివిజన్ పరిధిలో 18 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సరఫరా నిలుపుదల ఉంటుందని డిఈ తెలిపారు.నిలుపువేసే ప్రాంతాలలో రామచంద్రపురం టౌన్ లో ఉన్నటువంటి లైన్ మెంటి నేన్స్ మరియు చెట్టు కొమ్మలు తొలగించుట కొరకు రామచంద్రపురం టౌన్ 11 కె.వి చెల్లూరు ఫీడర్,11 కేవీ కొత్తూరు ఏపీ టిట్కో ఫీడర్,11కేవీ చోడవరం రూరల్ ఫీడర్, రామచంద్రపురం టౌన్ లో వీఎస్ఎమ్ కాలేజ్, పసలపూడి రోడ్డు,చైతన్య రైస్ మిల్,పెట్రోల్ బంక్, లెప్రసీ కాలనీ,కెవిఎస్ఆర్ నగర్ చర్చ్,మరియు కొత్తూరు టిట్కో, చోడవరం, నరసరావుపేట, అంబిక పల్లి అగ్రహారం, ఓదూరు,యనమదల మొదలగు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఎలక్ట్రికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నల రావు తెలిపారు. విద్యుత్ అంతరాయమునకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## ఈ నెల 18 న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మండపేట టౌన్...విశ్వం వాయిస్ న్యూస్...**
ఈ నెల 18 శుక్రవారం ఉదయం 08 -00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని మండపేట టౌన్ లో ఉన్న లైన్ మరమ్మత్తులు చెట్టు కొమ్మలు తొలగిస్తారని ఎలక్ట్రికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రత్నల రావు తెలిపారు.మారేడుబాక, పాటిమీద ,కేపీ రోడ్డు, బీసీ హాస్టల్ వద్ద, తహసిల్దార్ ఆఫీస్ రోడ్డు , తర్వాణిపేట, రాజారత్న రోడ్డు , బ్యాంకు కాలని, ఎంపీడీఓ ఆఫీస్ ఏరియా,శ్రీలక్ష్మి నగర్ ,గాంధీనగరం, పార్ధసారధి నగర్ , సైదులపేట , రైతు బజారు ఏరియా, సంగం పుంత రోడ్డు , టౌన్ హాల్ రోడ్డు, పాత బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఎలక్ట్రికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రత్నల రావు కోరారు.

## ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చెయ్యాలి




**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్**
రంపచోడవరం ఐటిడిఏ నందు జీవో ఎంఎస్ నెంబర్ 3 మరియు ఏజెన్సీ చట్టాలు పై వర్క్ షాప్ జరిగింది. మరియు ఆదివాసీ సంఘాల నాయకులు నుండి అభిప్రాయాలు కూడా సేకరించడం జరిగిందన్నారు. అనంతరం ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.భార్గవి ఐఏఎస్ కి ఆశ్రమ పాఠశాలలో తక్షణమే ఏ.ఎన్.ఏం పోస్టులు భర్తీ చేయాలని తెల్లంశేఖర్ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసురావు,కొవ్వాసు శ్రీనివాసరావు,కంగల శ్రీనివాస్, మడివి నెహ్రూ,కారం రామన్న దొర,మడకం వరప్రసాద్ దొర,చవలం శుభ కృష్ణ దొర,యాలగాడ నాగేశ్వరరావు, అద్వకేట్స్ ఆత్రం నవీన్ కుమార్,మడివి రవితేజ మొదలైన వారు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు శ్రీరామమూర్తికి పలువురు పరామర్శ

**- ఆయన పెద్ద కుమార్తె తేజస్విని చిత్రపటానికి పుష్పాంజలి**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఏపీయు డబ్ల్యూజే జిల్లా కన్వీనర్, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు మండేల శ్రీరామమూర్తి పెద్దకుమార్తె తేజస్విని అకాల మరణం వారి కుటుంబాన్ని అలాగే పత్రిక,చానల్లో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు,రాజకీయ ప్రముఖుల హృదయాలను కలచివేసింది. బుధవారం మూడవరోజు చిన్న కార్యక్రమం సందర్భంగా శ్రీరామమూర్తిని,ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి పలువురు నగర ప్రముఖులు ఆయన స్వగృహమైన బొమ్మూరూ మురళి కొండ వద్దకు చేరుకుని తేజస్విని చిత్రపటానికి పూలువేసి ఘన నివాళులు అర్పించారు.రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్,రాజమండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు,ఎమ్మెల్సీ సోము వీర్రాజు,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ,రాజమండ్రి మాజీ శాసన సభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, వైయస్ఆర్సీపీ పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రావు, నాయకులు బొంత శ్రీహరి,అడబాల రామకృష్ణ,కాశీ నవీన్ కుమార్, అశోక్ కుమార్ జైన్,మత్స్యటి ప్రసాద్,మజ్జి రాంబాబు,పలు పత్రికలు,ఛానెల్స్ జిల్లా ఇంచార్జీలు, బ్యూరోలు,జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా కెమెరామెన్లు,పలువురి జర్నలిస్టులు,పలువురు ప్రజాప్రతినిధులు ఆయనను కలసి ఓదార్చారు.

# మండలంలో ఎండుతున్న వరి నారుమళ్ళు




**-అట్టకెక్కిన సత్యసాయి వాటర్.**
**- త్రాగునీటికి వాటర్ ప్లాంట్ వెంట పరుగు.**

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**
కోరుకొండ మండలం చెంతనే గోదారమ్మ ఉరకలు వేస్తున్న త్రాగు సాగునీటికి ప్రతి ఏటా తీవ్ర అవస్థలు పడుతున్నామని కోరుకొండ మండలం పలు గ్రామాల రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జూలై మాసంలో జోరు వర్షాలతో రైతులు ముమ్మరంగా వరి నాట్లు నాటవలసిన సమయంలో సాగునీటి వెలితి కారణంగా అక్కడక్కడ వరినట్లు వేస్తున్న, నరసాపురం, గాదరాడ, కలవచర్ల, నందరాడ, బూరుగుపూడి, గుమ్ములూరు తదితర గ్రామాల్లో వరి ఆకుమళ్ళు ఎండిపోవడంతో అవకాశం ఉన్న రైతులు ట్రాక్టర్ తో నీరు తెచ్చుకొని తడుపుకుంటున్న, మరికొందరు ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఆకాశం వైపు చూస్తూ వరుణ దేవుని రాక కోసం వేడుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు ఎంతో ఆర్భాటంగా ఎత్తిపోతల పథకాలలో నీరు విడుదల చేస్తూ, ప్రతి చివరిఎకరా వరకు నీరిందిస్తామని చెప్తున్నా మాటలు, క్షేత్రస్థాయిలో నీటి మీద రాతలుగా మిగిలిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలంలో రాజానగరం నియోజకవర్గంలో అఖండ గోదావరి పరవళ్ళు తొక్కుతూ సముద్రంలో కలుస్తున్నాయి తప్ప, త్రాగునీటికి నేటికీ నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగమెరిగిన సత్యం. భగవాన్ సత్యసాయిబాబా కోట్ల రూపాయలు వెచ్చించి ఏజెన్సీ, మెట్ట ఏరియా ప్రజలకు త్రాగు నీరు అందిస్తున్న నేటి ప్రభుత్వాలు కనీసం వాటి బాగోగులు చూడలేక, సిబ్బందికి ఏడాది పైబడి జీతాలు ఇవ్వలేని నిస్పహ పరిస్థితిపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు కాలయాపన కబుర్లు మాని, ఖచ్చితమైన ప్రణాళికలతో ప్రతి చివరి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి పుష్కలంగా త్రాగునీరు ఇవ్వాలని ప్రజలు వేడుకుంటున్నారు. త్రాగునీటి విషయాన్ని బుల్లెద్దుపాలెం తదితరు గ్రామాల్లో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాకపోవడం ప్రజలు ఆవేదన చెందుతున్నారు.19 మాసాలుగా సత్యసాయి త్రాగునీటి పథకం సిబ్బందికి జీతాలు ఇవ్వలేని కారణంగా ఇబ్బంది సమ్మెబాట పట్టడంతో పలు మండలలోని ప్రజలు త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్ల వెంట పరుగులు పెడుతూ, తమ ఆరోగ్యాన్ని చేతులారా పాడు చేసుకుంటున్నామని రోదిస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ అమ్మని గౌరవించడం నేర్చుకోవాలి

**మహిళా చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి**
**డి.ఎస్.పి మురళీమోహన్**



**కొత్తపేట ఆలమూరు జూలై 16. విశ్వం వాయిస్ న్యూస్.**
మహిళా చట్టాల పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన పెంపొందించుకోవాలని కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్ లు సూచించారు. ఆలమూరు శ్రీ సిద్ధార్థ హైస్కూల్లో బుధవారం "మహిళలు సంరక్షణ" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మీ బంగారు భవిష్యత్తు కోసం మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని వాటిని నిర్లక్ష్యం చేయకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరాలని వారు సూచించారు. మీరు స్కూలుకు వచ్చే దారిలో అనేకమంది మిమ్మల్ని పెడదారి పట్టించడానికి ప్రయత్నిస్తారని అటువంటివారిని పట్టించుకోకుండా మీ లక్ష్యం వైపు పయనించాలని వారు కోరారు. ముందుగా ప్రతి ఒక్కరూ అమ్మని గౌరవించడం నేర్చుకోవాలని అమ్మని గౌరవించిన ప్రతి ఒక్కరు మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తారని వారు తెలిపారు. స్కూల్ కి వచ్చే దారిలో మిమ్మల్ని ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారి సమాచారాన్ని పోలీసులకు అందజేస్తే మీ పేర్లను గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని వారు చెప్పారు. ఈ సమావేశంలో సిద్ధార్థ స్కూల్ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ ఒక్క అర్హుడుకి అన్యాయం జరగదు

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**-13... 14 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలోని ఏ ఒక్క అర్హుడికి ప్రభుత్వ పథకాలు..సంక్షేమం విషయంలో అన్యాయం జరగదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.స్థానిక 13, 14 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... క్లస్టర్ ఇంచార్జ్ లు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, మొకమాటి సత్యనారాయణ నాయకులు రాచపల్లి ప్రసాద్, బుడ్డిగ రవి తదితరులతో కలిసి 13 డివిజన్ ఇంచార్జ్ కప్పల వెలుగు కుమారి, డివిజన్ నాయకులు బొర్రా చిన్ని, నగరబోయిన రామకృష్ణ, రాయి అప్పన్న బాబు, 14వ డివిజన్ ఇంచార్జ్ ఈతలపాటి రవి, డివిజన్ నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, ఈతలపాటి కృష్ణ, ప్రతాప్ తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్ లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారని అన్నారు. గత వైకాపా పాలకులు రాజమహేంద్రవరం నగరాన్ని అన్ని విధాల సర్వనాశనం చేశారని ప్రస్తుతం వాటన్నింటిని చక్కబెట్టే పనిలో తాము ఉన్నామన్నారు. గత పాలకులు కేవలం పైపై మెరుగుల కోసం మెయిన్ రోడ్లను మాత్రమే పట్టించుకుని వాటికి అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్లను గాలికి వదిలేయడం వల్ల స్థానిక ప్రజలు సరైన రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు సంచరించే అన్ని రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రజల ఆలోచనలు అవసరాలకు తగ్గట్టు సిసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణంతో పాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతొందని ఈ సందర్భంగా వివరించారు. నగరంలో సుమారు రూ. 250 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. పుష్కరాల నాటికి రాజమహేంద్రవరం నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. పుష్కరాలకు ముందు తరువాత అనే రీతిలో అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నాం



**రాజమహేంద్రవరం రూరల్ఎమ్మెల్యే గోరంట్ల...**




**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్నామని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి వ్యాఖ్యానించారు.బుధవారం కడియం మండలం కడియపులంక, వెంకయ్యమ్మపేట గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై కూటమి అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం ద్వారా మహిళలకు భారం తప్పిందన్నారు. తల్లికి వందనంతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి నగదు జమ చేస్తున్నామన్నారు.వైసిపి హయాంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. స్థానిక నాయకులు,టిడిపి రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో సాగుతుందన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని మించిన అభివృద్ధి మరో నాలుగేళ్లలో జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.అనంతరం ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన పలువురు ఎమ్మెల్యే గోరంట్ల వద్ద తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వెంకయ్యమ్మపేట అంగన్వాడీ కేంద్రం లో పరికరాలు, పుస్తకాలు ఎమ్మెల్యే గోరంట్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పాటంశెట్టి రాంజీ,టిడిపి రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ,రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మజ్జిపద్మ,ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్,మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బోడపాటి గోపి, ఎమ్మార్ పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, సత్తి గిరి,బొరుసు శేషగిరి,వారారాము, గోరు నాగేశ్వరరావు,పాతూరి రాజేష్,వరగోగుల వెంకటేశ్వర రావు,బండి నాగమణి,ఎం.విజయ, జల్దికృపారావుబిజెపినాయకులు బొర్నుసుబ్రహ్మణ్యం, కొటికలపూడి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## యోగా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆదికవి నన్నయ యూనివర్సిటీ ద్వారా శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పీజీ డిప్లొమా ఇన్ యోగా,యోగా సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ తెలిపారు. బుధవారం దీనికి సంబంధించిన వివరాలను ఆమె తెలియజేస్తూ 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి పీజీ డిప్లొమా ఇన్ యోగా వన్ ఇయర్ పార్ట్ టైమ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంతో పాటు శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరంలో 50 సీట్లు చొప్పున కోర్సును అందిస్తున్నామన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన స్త్రీ, పురుషులు పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 17వ తేదీ నుండి ఆగస్టు 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆగస్టు 21న కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులకు రూ.6 వేలు, బయట వారికి రూ.10 వేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.అలాగే మూడు నెలల యోగా సర్టిఫికెట్ కోర్స్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం క్యాంపస్లో అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 25వ తేదీన కౌన్సిలింగ్ జరుగుతుందని తెలియజేశారు. విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులకు రూ.1500, బయటి వారికి రూ.3000 ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను లేదా 7382308440 సంప్రదించాలని తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియను యూనివర్సిటీలోని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య పి ఉమామహేశ్వరిదేవి నిర్వహిస్తారని తెలియజేశారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# వయస్సు పెరిగినా క్రీడాస్ఫూర్తి తగ్గకూడదు

- 40ఏళ్ల కేటగిరీలో క్రికెట్ టోర్నీ నిర్వహించడం అభినందనీయం
- మాస్టర్స్ కప్ టోర్నీలో మ్యాచ్ లు ప్రారంభిస్తూ ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత్ రైసింగ్ ఫౌండేషన్ జై కిషన్ (జె.కె) ఆధ్వర్యంలో రాజమండ్రి జిల్లా పోలీస్ గ్రౌండ్లో మాస్టర్స్ కప్ టోర్నీ (40 సం. కేటగిరీ ) క్రికెట్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ సోము విచ్చేసారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రెండు జిల్లాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో జైకిషన్ టీమ్ మొక్కవోని ధైర్యంతో 40ఏళ్ళు దాటిన వారికి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కుంబ్లే లాంటివాళ్లు ఆట నుంచి రిటరవుతున్నారని, అయితే రిటైర్ అనేది టైర్ కాదని క్రీడా స్ఫూర్తి అన్నివేళలా ఉండాలని సోము వీర్రాజు అన్నారు. 40ఏళ్ల వయస్సులో ఆడితే ఇబ్బందేమీ ఉండదని, ఎందుకంటే వయస్సు పెరుగుతున్నా సరే,ఆ భావనను దరిచేరనీయకుండా ముందుకు వెళ్లాలని ఆయన ఉత్సాహ పరిచారురాజమండ్రికి స్టేడియం, క్రీడా సౌకర్యాలు సమకూరనున్నా యని అందుచేత ప్రతిరోజూ ప్రాక్టీసు చేస్తూ క్రీడల్లో పాల్గొనాలని సోము వీర్రాజు సూచించారు.టాస్ వేసి, క్రికెట్ టీములను పరిచయం చేసుకున్నారు.బ్యాటింగ్ చేసి మ్యాచ్ ప్రారంభించారు. జైకిషన్(జె.కె), మిధున్ వర్మ , మూర్తి చౌదరి, చల్లా బాల మురళి అడబాల రామకృష్ణ, చైతన్య, పిల్లి గంగరాజు,కాలెపు సత్య సాయిరాం, కళ్యాణ్, నాగార్జున,కందికొండ రమేష్, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు. 8 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ లో తూర్పు పశ్చిమగోదావరి, కాకినాడ జిల్లాల నుంచి టీమ్ లు పాల్గొంటున్నాయి.

## ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ నివారణకు డ్రోన్ నిఘా చర్యలు

# జగ్గంపేట సర్కిల్ పోలీసుల సరికొత్త చర్యలు





**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జగ్గంపేట సర్కిల్ పోలీసు శాఖ విద్యార్థుల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాలలు మరియు కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సంఘటనలు ఎదుర్కొనకుండా ఉండేందుకు తాజా టెక్నాలజీని వినియోగిస్తోంది.ఈ దిశగా, సర్కిల్ పరిధిలోని అన్ని పాఠశాలలు మరియు ప్రైవేట్ కళాశాలల వద్ద ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో డ్రోన్ల సహాయంతో నిఘా చర్యలు చేపడుతున్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా అనుమానితులను గుర్తించడం, విద్యార్థులు ప్రత్యేకంగా విద్యార్థినులు భద్రతగా ఉన్నారని నమ్మకం కలుగజెయ్యడం ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం.బుధవారం జగ్గంపేట మండలంలోని రాజపూడి హైస్కూల్ వద్ద డ్రోన్ కెమెరా ద్వారా పరిసర ప్రాంతాల్లో నిఘా నిర్వహించారు. డ్రోన్ పర్యవేక్షణతో పాటు పోలీసు బృందాలు కూడా పటిష్టమైన పెట్రోలింగ్ చేపట్టాయి. ఇది విద్యాసంస్థల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల కట్టుదిట్టమైన చర్యలలో ఒక భాగంగా చేపట్టారు.జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ చర్యలతో విద్యార్థుల్లో భద్రతాభావం పెరిగి, సమాజంలో మంచి సందేశం వెళ్లింది. ప్రజలు కూడా ఈ చర్యలను ప్రశంసిస్తున్నారు.

# రూ. 4,54,547 వరి విత్తనాలు, ఎరువుల అమ్మకాల నిషేధం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని శ్రీ భక్తాంజనేయ ఫెర్టిలైజర్స్ షాపులోని రూ. 2,05,347ల విలువ చేసే ఎరువుల విక్రయాలపై ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధం విధించింది. వ్యవసాయశాఖ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖల అధికారులు సంయుక్త ఆకస్మిక తనిఖీల ఫలితంగా ఈ అమ్మకాలను నిలుపుదల చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయశాఖ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా బుధవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఇందులో భాగంగానే శ్రీ భక్తాంజనేయ ఫెర్టిలైజర్స్ షాపులో కూడా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రూ. 2,49,200 విలువ చేసే వరి విత్తనాలు, రూ. 2,05,347 విలువ చేసే ఎరువుల అమ్మకాలనూ నిలుపుదల చేసారు. గోదాములోని సరకుల దస్త్రాల్లో పేర్కొన్న వివరాలకూ, వాస్తవ సరకుల నిల్వలకూ మధ్య భారీ వ్యత్యాసం ఉండటం, వివిధ ఫారాలు లేకపోవడం వంటి లోపాలను తనిఖీ అధికారులు గుర్తించారు. దీంతో తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ సీజ్ చేసిన వరి విత్తనాలు, ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలని తనిఖీ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శంషి, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై పి.శివరామకృష్ణ, మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ, ఏఈఓ. ఆర్.మౌళిప్రసాద్ పాల్గొన్నారు.

# సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులు జీతాలు ఇవ్వాలి

- ప్రభుత్వాన్ని కోరిన సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులు 53 మంది తమకు రావలసిన 19 నెలల జీతాలు ఇవ్వాలని గత తొమ్మిది రోజులుగా విధులు బహిష్కరించి రాజమండ్రి లాలాచెరువు సెంటర్లో గల రక్షిత మంచినీటి పథకం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం వద్ద తమకు న్యాయం చేయాలని సమ్మె చేస్తున్నా సరే ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా కాయాపన చేయడంపై సామాజిక ఉద్యమ కారుడు పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టారు.100 గ్రామాలలో ప్రజలు సత్యసాయి పైప్ లైన్ ద్వారా వచ్చే మంచినీళ్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు త్రాగునీరు అందించడం, త్రాగునీరు అందించే కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. 19 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంభ పోషణ ఏ విధంగా సాగుతుంది అని సంబంధిత అధికారులను సూర్యచంద్ర ప్రశ్నించారు.ఈ ఎస్ ఐ ,పిఎఫ్ గత 25 నెలలుగా చెల్లించకపోవడం వలన అనేక సదుపాయాలను కోల్పోయారన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రజలకు ఉచిత తాగునీరు అందించాల్సిన ప్రభుత్వం సత్యసాయి త్రాగునీటి పథకానికి నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రతిసారి జీతాల కోసం రోడ్డుపై టెంట్ వేసి ఈ విధంగా నిరసన తెలిపితే గాని జీతాలురావు అనే ధోరణి నుండి కార్మికులకు శాశ్వత పరిష్కారం కల్పించి ప్రతినెలా జీతాలు వచ్చే ఏర్పాటు చేయాలని సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.సంబంధిత పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు స్పందించి వీరి సమస్యను పరిష్కరించి తక్షణమే 90 గ్రామాలకు సత్యసాయి పథకం ద్వారా త్రాగునీరు అందించాలని పాటంశెట్టిసూర్యచంద్రకోరారు.జగ్గంపేట,రాజానగరం,రంపచోడవరం శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ లు బాధ్యత తీసుకొని సమస్య తక్షణం పరిష్కరించాలని సూర్యచంద్ర డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం చేయని పక్షంలో సత్యసాయి మంచినీటి పథకం ద్వారా ఇబ్బంది పడుతున్న 100 గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళనలు, నిరసనల ద్వారా కార్మికులకు అండగా నిలుస్తామని తెలిపారు.

## నియోజకవర్గంలోని మూడు

# మండలాల్లో కమ్యూనిటీ సెంటర్లు-బత్తుల.

-సాగునీరు కోసం 2500కోట్లతో పక్కా ప్రణాళికలు.
-104 కోట్లతో కలవచర్లలో ఇండస్ట్రియల్ పార్క్.
-120 కోట్లతో రోడ్లు,డ్రైనేజీలు.
-రైస్ రీసెర్చ్ సెంటర్ పామాయిల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు.
-నియోజకవర్గంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి.




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తులతో p4 కార్యక్రమం ద్వారా తగిన ప్రణాళికలు రచిస్తుందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. బుధవారం రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జె ఏ ఝాన్సీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధికారులతో బత్తుల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ బత్తుల మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి, అధికారులు ప్రజల నుండి సలహాలు,సూచనలు తీసుకుంటున్నామన్నారు. చంద్రబాబు విజన్ 2047 దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి, సంక్షేమానికి ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. రాజానగరంలో డిగ్రీ, ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలు తీసుకువస్తామన్నారు.నియోజకవర్గంలో సాగునీరు కోసం 2500కోట్లతో ప్రణాళికలు ముఖ్యమంత్రికి అందించమన్నారు. 104 కోట్లతో కలవచర్లలో ఇండస్ట్రియల్ పార్క్, రైస్ రీసెర్చ్ సెంటర్,పామాయిల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. 120



కోట్లతో రోడ్లు,డ్రైనేజీలు అభివృద్ధి చేస్తామని, పంచాయతీ రాజ్ లింక్ రోడ్లు వేయడం, రాబోయే 30ఏళ్ల వరకు రోడ్ల సమస్య లేకుండా చూస్తామన్నారు. రాజానగరం నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధి చేస్తాము. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఝాన్సీ, కోరుకొండ ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్,కిమిడి శ్రీరామ్,కొత్తపల్లి రఘు, వడ్డి చిన్న,వేగిశెట్టి రాజు, అడ్డాల శ్రీను, గళ్ళ రంగా, తోట రామకృష్ణ,అరిగెల రామకృష్ణ, చిట్టిప్రోలు సత్తిబాబు,తోట అనిల్ వాస్, యర్రంశెట్టి పోలరావు, అడపా శ్రీనివాస్, గంగిశెట్టి రాజేంద్ర, వివిధ శాఖల అధికారులు, జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంఛార్జి మంత్రికి నియోజకవర్గ సమస్యల వినతి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. జిల్లా కేంద్రం కాకినాడలోని జిల్లా కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఇతర ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటుగా ఎమ్మెల్యే సత్యప్రభ కూడా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ప్రధాన సమస్యలను సభ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. సమావేశం



చేశారు. నియోజకవర్గంలో ప్రధాన ఆసుపత్రి అయిన ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ జాతీయ రహదారిని ఆనుకొని ఉండటం వల్ల పెద్ద సంఖ్యలో ప్రమాదాల కేసులు వస్తుంటాయని, క్షతగాత్రుల సంఖ్య పెరగడంతో సేవలందించడం అక్కడ వైద్యులకు కష్టం అవుతున్నదని, మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఈ ఆస్పత్రిని ఏరియా ఆసుపత్రిగా ఉన్నతీకరించాల్సిన ఆవశ్యకత ఉందని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. అలాగే నియోజక వర్గంలోని విద్యుత్తుశాఖ అధికారులు అత్యంత ట్రాన్స్ఫార్మర్లు లేక రైతులు, ప్రజలు అనేక విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలిన పాఠశాలల భవనాల నిర్మాణం వెంటనే చేపట్టాలని, త్రాగునీటి ఎద్దడి లేకుండా వాటర్ ట్యాంకులకు పైపులైన్లు ఏర్పాటు చేయాలని, డ్రెయిన్ల నిర్మాణం వంటి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏలేశ్వరం మండల ప్రధాన రహదారి అయిన రమణయ్య పేట - జె.అన్నవరం రహదారి, శంఖవరం - రౌతులపూడి రహదారి, చిన్నింపేట - ఏలూరు రహదారి నిర్మాణం వెంటనే చేపట్టాలని, నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా ఇంఛార్జి మంత్రిగా సహకరించాలని మంత్రి నారాయణను ఎమ్మెల్యే కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. బాగా పని చేస్తున్నారు సత్యప్రభ అంటూ ఎమ్మెల్యేని మంత్రి అభినందించారు.

## పుష్కర యర్రంపాలెం లిఫ్ట్ నుండి 13000 ఎకరాలకు సాగునీరు విడుదల చేసిన పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గండేపల్లి మండలం యర్రం పాలెం పుష్కర లిఫ్టు నుండి సుమారు 15 గ్రామాలకు 13000 ఎకరాలకు సార్వ పంట సాగు చేసుకునేందుకు పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కరరావు మాట్లాడుతూ మెట్ట ప్రాంత భగీరధుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో మెట్ట ప్రాంతానికి పుష్కర ఎత్తిపోతల పథకం తీసుకొచ్చి రైతులకు నీరందించిన ఘనత ఆయనకే చెందుతుందని తాళ్లూరులిఫ్ట్ ను 55 కోట్లతో సిమెంట్ పైపులు స్థానంలో ఐరన్ పైపులు వేసి మరమ్మతులు చేసేందుకు టెండర్లు కూడా పిలవడం జరిగిందని తొందర్లోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నదాత సుఖీభవ తొందర్లోనే అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా, నాయకంపల్లి సొసైటీ చైర్మన్ పాలకుర్తి ఆదినారాయణ, నీటి డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి లక్ష్మీపతిరావు, డి ఈ మోహన్ రావు, జేఈలు హేమ సుందర్, సుధా, నీటి సంఘం సభ్యులు, ఉండవల్లి వీరభద్రరావు, తతిన నాగేశ్వరరావు, బిక్కిన వెంకట్రావు, సాయి కృష్ణ, భాస్కరరావు, రామచంద్రరావు, కుదప మురళి, వినోద్ కుమార్, సుబ్బారావు, నాయకంపల్లి టిడిపి అధ్యక్షులు ఉండవల్లి చంద్రశేఖర్, య ర్రంపాలెం టిడిపి అధ్యక్షులు ముత్యాల భాస్కరరావు, నాయకంపల్లి, సూరంపాలెం, యర్రంపాలెం, కాట్రావులపల్లి, కోటపాడు, ఆనూరు, మర్రిపూడి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగారాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు రామవరం ఆయన స్వగృహం నందు అభిమానులకు కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా, వ్యక్తిగతంగా ఆయనని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రామవరం గ్రామ ప్రజలు పూలమాలలతో ముంచెత్తి భారీ బాణాసంచా కాల్పులతో, జ్ఞాపికలు అందిస్తూ ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వైభవంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నన్ను ఎప్పుడు తమ కన్న బిడ్డల ఆదరాభిమానాలు చూపిస్తూ ఇంతటి ప్రేమానురాగాలు అందజేస్తున్న రామవరం గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాండ్రంగి రాంబాబు, కర్రీ రామచంద్ర రెడ్డి, కింగం రమణ, భూపాలపట్నం ప్రసాద్, కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బో దిరెడ్ల సుబ్బారావు, కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, జగ్గంపేట మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బొడ్డేటి సుమన్, అధిక సంఖ్యలో రామవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మోమోరియల్ ట్రస్టుకు స్థలం కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన జగ్గంపేట ఆర్యవైశ్యులు

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంకు ఆరు ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయింపు పై హర్షం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు ) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు దశ దిశ రూపొందిస్తున్న వెజినరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఆయన ఆత్మ బలిదానాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీ పొట్టి శ్రీరాములు ట్రస్ట్ కు 6 ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని నెలకొల్పి స్మృతి వనం ఏర్పాటు చేయడం మా ఆర్యవైశు




ళ్యలందరికీ ఎంతో ఆనందంగా ఉందని స్మృతి మనం పెట్టే ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా బాసిల్లడానికి కుటమి ప్రభుత్వం చేస్తున్న ఇంతటి మహత్కార్యాన్ని స్వాగతిస్తూ అర్థం వ్యక్తం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ కి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బి నూకబాబు, కంచర్ల శ్రీనివాస్, కంచర్ల బాబు, కొత్త నాగ పండు, వి రాధాకృష్ణ రావు, కొత్త రాము, కొత్త వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు, మాతంశెట్టి సాయిబాబా, మాతంశెట్టి నారాయణ, మానేపల్లి నానాజీ, కొత్త శ్రీను, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# పూర్తి సమయం ప్రజా సమస్యల పరిష్కారానికే వెచ్చిస్తా ...

-వై.కా.పా. దుకాణాం మూయించాల్సిందే
-శంఖవరం, రౌతులపూడిలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా భా.జ.పా. పూర్వ అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
ఇకపై నా సంపూర్ణ సమయం అంతటినీ ప్రత్తిపాడు నియోజకవర్గపు ప్రజా సమస్యల పరిష్కారానికే వెచ్చిస్తానని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు, 2019 ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి చిలుకూరి రాంకుమార్ తన మనోగతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పార్టీ నేతగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, మిగతా పార్టీల నేతల సమన్వయం, సహకారంతో నియోజకవర్గ ప్రజల పురోభివృద్ధికి నిరంతరం పూర్తి సమయం తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు. మండల కేంద్రం శంఖవరం ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో బుధవారం నాటి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీకి మంచి కేడర్ ఉంది. ఆలాగే నియోజక వర్గంలోని ప్రతీ గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీకి కూడా పరిమిత సంఖ్యలో ఐనప్పటికీ కార్యకర్తలు ఉన్నారు. ఏడాది లాగే ఇకపై కూడా కూటమిలోని తెలుగు దేశం, జనసేన పార్టీల నేతలతో కలిసి కట్టుగా మరింత నిబద్ధతతో ప్రజా సమస్యలను నిరంతరం పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉందో, ఎక్కడ రోడ్డు సమస్య ఉందో, ఎక్కడ పథకాలు ఆగిన ఆరోపణ ఉందో, ఎక్కడ విద్య, వైద్య సమస్య ఉందో... అది చిన్నది, పెద్దది అని తేడా లేకుండా పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం. ప్రజల అభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే శంఖవరం, రౌతులపూడి మండలాలు ఒక ప్రత్యేక నియోజక వర్గంగా రూపాంతరం చెందే అవకాశం ఉందనీ, అందువల్ల ఈ రెండు మండలాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రాజకీయంగా ముందుకు సాగుతా నన్నారు. ఇకపై తాను ప్రతీ గ్రామాన్నీ సందర్శించి, ప్రజా సమస్యలను తెలుసు కుంటాను. ప్రజలతో మునుపటి కన్నా మిన్నగా మమేకం అవుతాను. మరింత చురుకుగా, వేగంగా కూటమి నేతల సమన్వయంతో ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేలా ప్రజాసేవ చేయాలను కుంటున్నట్టు రాంకుమార్ తన మనోగతాన్ని శంఖవరం పాత్రికేయుల ముందు ఆవిష్కరించారు. ఈ రెండు మండలాల పరిధిలో కోటనందూరు – కత్తిపూడి రహదారిపై నిరంతరం వందల సంఖ్యలో క్వారీ లారీలు ప్రయాణిస్తున్నాయి. ఇవి సమయపాలన పాటించడం లేదు. పాఠశాలల విద్యార్థుల పయనం సమయంలోనూ ఇవి తాత్కాలికంగానైనా ఆగడంలేదు. ఇవి విద్యార్థుల రాక, పోకల సమయాల్లో తిరగ కూడదు. ఈ గ్రామీణ రహదార్లు చాలా చిన్నవి. క్వారీ లారీల విచ్చలవిడి రవాణాను ఈ రోడ్లు తట్టుకోలేవు. అంత సామర్థ్యం వీటికి లేదు. గ్రామాల్లో నిరంతరం ఈ క్వారీ లారీల విచ్చలవిడి రవాణా వల్ల రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. నిత్యం పదే పదే రవాణా అంతరాయం కలుగుతోంది. ఏం రంగం విధానం అయినా ప్రభుత్వ విధానాన్ని గౌరవించుకుంటూనే కొనసాగించాలి. ఈ క్వారీ లారీల సమస్యలపై ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదుకు ప్రయత్నిస్తే ఆ శాఖ అధికారులు స్పందించలేదు. చివరకు వాట్సాప్ లో ఫిర్యాదు చేసామన్నారు.

**వై.కా.పా. దుకాణాం మూయించాల్సిందే ....**
రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేయించాల్సిన అవసరం ఉంది. దుర్మార్గపు ఆలోచనతో హింసాత్మకంగా, ధారుణ పాలనను జగన్ కొనసాగించారు. ఇకపై ఆ పార్టీని ఎన్నుకోవద్దు. ఆ పార్టీలోని కొంత మంది మంచి నేతలు బారతీయ జనతా పార్టీకి ఆకర్షితులు అవుతున్నారు. ఇతర పార్టీల్లో ఉండి ఎవరినీ ఇబ్బంది పెట్టని వారిని మాత్రమే భా.జ.పా.లోకి ఆహ్వానిస్తాం. మంచి రాజకీయ నాయకత్వ లక్షణాలున్న యవనేతలు రాజకీయంగా ముందుకు రావాలి. మంచి నాయకులు ఉన్న పార్టీకే ఎన్నికల్లో పట్టం కట్టాలంటూ చిలుకూరి రాంకుమార్ చెప్పుకొచ్చారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బాలిపల్లి చక్రి, పడాల నానాజీ, నక్కా కృష్ణమూర్తి, సోము సత్తిబాబు, అయ్యప్ప, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టు కొరకు దరఖాస్తుల ఆహ్వానం




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ మరియు హిస్టరీ అధ్యాపక పోస్టులను అతిథి అధ్యాపకుల ద్వారా భర్తీ చేయాలని గౌరవ ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50% శాతం కలిగి, టీచింగ్ అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత ఉంటుందని, అదేవిధంగా పదవి విరమణ పొందిన ప్రిన్సిపల్స్,జూనియర్ లెక్చరర్స్,స్కూల్ అసిస్టెంట్స్, ప్రొఫెసర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ నాగుల్ మీరా తెలిపారు.పూర్తి సమాచారం కొరకు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## భూముల విలువల పెంపుపై వారంలో తేల్చేస్తాం



భూముల మార్కెట్ విలువల పెంపుపై గత ఏడాది ఏప్రిల్ నుంచి కసరత్తు జరుపుతున్న అధికారులు.. ఎట్టకేలకు సర్కారుకు ప్రతిపాదనలు సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు.
భూముల విలువల పెంపుపై వారంలో తేల్చేస్తాం
రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు భూముల మార్కెట్ విలువల పెంపుపై గత ఏడాది ఏప్రిల్ నుంచి కసరత్తు జరుపుతున్న అధికారులు.. ఎట్టకేలకు సర్కారుకు ప్రతిపాదనలు సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు. భూముల మార్కెట్ విలువల పెంపువిషయమై వారం రోజుల్లో శాఖాపరంగా తుది నిర్ణయం తీసుకుంటామని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ.. తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేస్తామని..ఆ తరువాత సర్కారు సూచనల ప్రకారం ముందుకెళ్తామన్నారు. ఈ వారంలో మంత్రి వద్ద విలువల పెంపుపై ఏకాభిప్రాయానికి వస్తే.. ఆ తరువాత ఇవే ప్రతిఎరాదనలను సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు తీసుకెళ్లనున్నారు. ఆయనతో చర్చించాక మార్పులు, చేర్పుల అనంతరం విలువల పెంపుపై స్పష్టత వచ్చే అవకాశముందని రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు చెబుతున్నాయి

## ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై
# తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోం

సీనియర్ టిడిపి నాయకులు ఎండి జహంగీర్.

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆమె భర్త మఠం విజయ భాస్కర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోమని చింతూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏండి జహంగీర్ హెచ్చరించారు. బుధవారం చింతూరులో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. రంపచోడవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే శిరీష దేవి మఠం విజయభాస్కర్లు అనునిత్యం శ్రమిస్తున్నారని, చిన్న సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి వాటిని పరిష్కారం చేయటంతో పాటు తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. గతానికి భిన్నంగా రంపచోడవరం ప్రజల సౌకర్యార్థం తమ సొంత వాహనాన్ని అంబులెన్స్ గా మార్చిన ఘనత ఎమ్మెల్యే శిరీష దేవికి ఆమె భర్త మఠం విజయభాస్కర్ కే దక్కుతుందని అన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైసిపి కి మాత్రమే ఉందనీ ఆయన విమర్శించారు. రంపచోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసిన ఏడాదిలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని,గతంలో గోతుల మయంగా ఉన్న రోడ్లను ఏడాది కాలంలోనే మరమ్మతులు చేశారని అనేక గ్రామాలకు రహదారులు మంజూరి అయినాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే శిరీష దేవి జీతం డబ్బులతో అనేక పిహెచ్ సి లకు ఇన్వర్టర్ లను అందించి చరిత్ర సృష్టించారని గతంలో రంపచోడవరం




నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దిక్కు లేదని ఇప్పుడు ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీ స్పీకర్ వద్ద ప్రత్యేక అనుమతి తీసుకొని రంప చోడవరం నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘంగా మాట్లాడిన విషయం సుదీర్ఘంగా చర్చించిన విషయం అనేక టీవీ ఛానల్ లో పత్రికల్లో వచ్చింది చదవలేదా, లేక మీకు తెలియదా అని ప్రశ్నించారు? ప్రశ్నించారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అండగా మేము ఉన్నాం అని మనో స్థైర్యం కల్పించి న గొప్పతనం మఠం విజయభాస్కర్ కే సాధ్యమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన షాక్ తో బుద్ధి తెచ్చుకొని మెలగాలని, తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బోక్కిలి రాంబాబు, కుంజ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి జే కేసిటి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఇన్వర్టర్ వితరణ




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:**
అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో కూనవరం తహసిల్దార్ కార్యాలయానికి జే కే సిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ రూ 20'000 విలువైన ఇన్వర్టర్ ను తహసీల్దార్ కె. శ్రీనివాసరావు కు గురువారం అందజేశారు.కొన్ని రోజుల క్రితం తహసిల్దార్ శ్రీనివాస్ జమాల్ ఖాన్ ను ఫోన్ లో సంప్రదించి కూనవరం మండలం లో వరదల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడి విధులకు తీవ్ర ఆటంకం గా ఉంటుందని ప్రజలకు సకాలంలో సేవలు అందించలేక పోతున్నామని వరదల సమాచారం కూడా ప్రజలకు చేరా వేసేందుకు విద్యుత్ సౌకర్యం చాలా అవసరమని అందుకు గాను ప్రజా సౌకర్యార్థం ఒక ఇన్వర్టర్ ను ట్రస్ట్ ద్వారా అందజేయాలని కోరడమైనది. జమలా?న్ సానుకూలంగా స్పందించి ఇన్వర్టర్ ను అందజేసినారు. తహసిల్దార్ శ్రీనివాస్ జమలా?న్ కు ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఏం డి జహంగీర్,పి. సాల్మన్ రాజు.నటరాజ్, రసూల్.ఆర్.వో జల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మోహిత్‌రెడ్డిపై తొందరపాటు చర్యలొద్దు

మధ్యంతర ఉత్తర్వులు 23 వరకు పొడిగించిన హైకోర్టు



**అమరావతి,**
మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఈ నెల 23 వరకు పొడిగించింది. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను 23వ తేదీకి వాయిదా వేసింది. బుధవారం హైకోర్టు సింగిల్ జడ్జి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం కుంభకోణం కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సి.నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ... ఈ కేసులో పిటిషనర్‌ను నిందితుడిగా(ఏ39)గా చేర్చారన్నారు. మోహిత్‌రెడ్డి తండ్రి వద్ద పనిచేసిన సెక్యూరిటీ సిబ్బంది ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పిటిషనర్‌ను నిందితుడిగా చేర్చారన్నారు. పిటిషన్‌పై విచారణను వాయిదా వేయాలని కోరారు. పిటిషనర్‌పై తొందరపాటు చర్యలు వద్దంటూ ఇదే హైకోర్టులోని మరో న్యాయమూర్తి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారని, వాటిని పొడిగించాలని కోరారు.

# తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలి

-ఇచ్చంపల్లి రిజర్మాయర్ నిర్మించాలి.. జాతీయ హోదా ఇవ్వాలి
-పాలమూరు-రంగారెడ్డికి 45 టీఎంసీలతో ఆమోదం తెలపాలి
-శ్రీశైలం నుంచి బ్యాక్‌వాటర్ తరలింపును అడ్డుకోవాలి: ఉత్తమ్
-ముఖ్యమంత్రుల సమావేశంలో తెలంగాణ ఎజెండా ప్రస్తావన

**హైదరాబాద్,**
కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తెలంగాణ ఎజెండాను ఉత్తమ్ ప్రస్తావించారు.

**తెలంగాణ ఎజెండాలోని అంశాలు..**
గోదావరి-కావేరి అనుసంధానంలో భాగంగా ఇచ్చంపల్లిలో రిజర్వాయర్ కట్టాలి. 148 టీఎంసీలతో చేపట్టే గోదావరి-కావేరిలో తెలంగాణకు కేటాయించే వాటాను ఇతర బేసిన్‌లో వాడుకోవడానికి అవకాశం ఇవ్వాలి. ఇచ్చంపల్లి బ్యారేజీ నుంచి 200 టీఎంసీల వరద జలాలను వాడుకోవడానికి వెసులుబాటు కల్పించాలి. పోలవరం ప్రాజెక్టులాగే ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి, ఆర్థిక సహాయం అందించాలి.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను తొలిదశలో కేటాయించిన 45 టీఎంసీల నీటితో ఆమోదం తెలిపాలి. మైనర్ ఇరిగేషన్‌లో 90 టీఎంసీలు ఉండగా... అందులో పొదుపు చేసిన 45 టీఎంసీలను పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయించాం. ఈ ప్రాజెక్టుకు రెండో దశ పర్యావరణ అనుమతి ఇవ్వాలి. డిండి ఎత్తిపోతలనూ క్లియర్ చేయాలి.సమ్మక్కసాగర్ (తుపాకులగూడెం) ప్రాజెక్టు డీపీఆర్‌ను క్లియర్ చేయాలి. ఛత్తీసగఢ్ నుంచి ఎన్‌వోసీ తెచ్చుకోవాలని సీడబ్ల్యూసీ షరతు విధించింది. ప్రాజెక్టుకు వచ్చే వరదతో ముంపునకు గురయ్యే ప్రాంతాలకు ఐఐటీ ఖరగ్‌పూర్ నివేదిక ఆధారంగా పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం.శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి ఏపీ నీటి మళ్లింపును అడ్డుకోవాలి. 20 రోజుల్లో 200 టీఎంసీలను ఇతర బేసిన్‌లకు తరలించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏపీ అభివృద్ధి చేసింది. రాయలసీమ ఎత్తిపోతల పథకం నుంచి రోజుకు 3 టీఎంసీలల తరలింపు కోసం పనులు చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి రోజుకు 8 టీఎంసీలు, ముచ్చుమర్రి నుంచి రోజుకు 0.63 టీఎంసీలు, మల్యాల నుంచి రోజుకు 0.545 టీఎంసీల నీటి తరలిస్తున్నారు. దీన్ని అడ్డుకోవాలి.శ్రీశైలం, నాగార్జునసాగర్‌లోని అన్ని కాంపోనెంట్ల వద్ద టెలిమెట్రీ కేంద్రాలు పెట్టాలి. దీనికోసం 2024-25లో తెలంగాణ రూ.4.15 కోట్లు విడుదల చేసింది. అయినా జాప్యం జరుగుతోంది.తుంగభద్ర జలాలను కేసీ కెనాల్‌కు హైలెవల్, లోలెవల్ కెనాల్ ద్వారా తరలిస్తూనే శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి కూడా తీసుకెళుతున్నారు. ముచ్చుమర్రి, ఎస్కేప్ రెగ్యులేటర్ ద్వారా కేసీ కెనాల్‌కు నీటిని తరలిస్తున్నారు. ఇది బచావత్ ట్రైబ్యునల్‌కు వ్యతిరేకం. తక్షణమే దీనిని అడ్డుకోవాలి.రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేయకుండా ఎన్జీటీ స్టే విధించిననా.. ఏపీ అక్రమంగా పనులు చేపడుతోంది. వీటిని కేంద్రం అడ్డుకోవాలి. పోతిరెడ్డిపాడు నుంచి శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్(ఎసఆర్ఎంసీ)కు రోజుకు 44 వేల క్యూసెక్కుల నీటి తరలిస్తుండగా.. కెనాల్ లైనింగ్ చేసి.. రోజుకు 89,762 క్యూ?సెక్కులు తరలించడానికి పనులు చేస్తున్నారంనిర్వహణ ప్రమాదంలో పడింది. గత ఆరేడేళ్లుగా ఈ ప్రాజెక్టు మరమ్మతులు చేయడం లేదు. కోట్లాది మంది దీనిపై ఆధారపడి జీవిస్తున్నారు. అక్రమంగా ఏపీ నీటి తరలింపుతో జలవిద్యుత్ ఉత్పాదనపై, తాగు, సాగునీటి అవసరాలపై తీవ్రమైన ప్రభావం పడుతోంది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి కేంద్రం ఏఐబీపీ కింద ఆర్థిక సహాయం అందించాలి. ఈ ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదికను 2009 ఏప్రిల్‌లో సమర్పించగా... దీనికి సీడబ్ల్యూసీ 2010 ఏప్రిల్‌లో సమ్మతి తెలిపింది.



# రాష్ట్ర క్రీడారంగ అభివృద్ధికి సహకరించండి

-కేంద్రమంత్రికి చంద్రబాబు విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,**
నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. సీఎం ఢిల్లీ పర్యటనలో భాగంగా రెండోరోజు కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు, విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ.27కోట్లు, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్-2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్రమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వీటి నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కోరారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని విన్నవించారు. రాష్ట్రంలో క్రీడరంగ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(సాయ్) శిక్షణ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, ఇందుకు సహకరించాలని సీఎం కోరారు



# బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి సిగ్గుపడుతున్నా

## మమతా బెనర్జీ




**కోల్‌కతా విశ్వం వాయిస్ న్యూస్**

బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి తాను సిగ్గుపడుతున్నానని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే ప్రజలపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా బుధవారం కోల్‌కతాలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలో జరిగిన నిరసన ర్యాలీలో టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆ పార్టీ సీనియర్ నేతలతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాగా, ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రసంగించారు. బెంగాలీ మాట్లాడే వారందరినీ బంగ్లాదేశీ రోహింగ్యాలు అని బీజేపీ పిలుస్తున్నదని విమర్శించారు. రోహింగ్యాలు మయన్మార్‌లో నివసిస్తారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ పౌరులందరికీ సరైన గుర్తింపు కార్డులు, గుర్తింపు ఉన్నాయని అన్నారు. 'బెంగాల్ బయటకు వెళ్లిన కార్మికులు స్వయంగా వెళ్లలేదు. వారికి నైపుణ్యాలు ఉన్నందున వారిని నియమించారు. బెంగాలీ మాట్లాడే వారిని అరెస్టు చేసి జైలులో పెడుతున్నారు. ఎందుకు? పశ్చిమ బెంగాల్ భారతదేశంలో భాగం కాదా?' అని ప్రశ్నించారు. బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి తాను సిగ్గుపడుతున్నానని అన్నారు. మరోవైపు ఆ రాష్ట్రంలోని జిల్లాల్లో కూడా టీఎంసీ ఆధ్వర్యంలో ఇలాంటి నిరసన కార్యక్రమాలు జరిగాయి. ప్రధాని మోదీ పశ్చిమ బెంగాల్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ నిరసనలు జరుగడం ప్రాధాన్యత సంతరించుకున్నది. బెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

# కేరళలోని ఆరు జిల్లాల్లో హై అలర్ట్

## నిఫా వైరస్‌తో మరో మరణం..




**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్**

కేరళ లో ప్రమాదకర నిఫా వైరస్ మరోసారి ఆందోళన కలిగిస్తున్నది. ఈ వ్యాధి సోకి ఒక టీనేజర్ గత నెల 1న కోజీకోడ్‌లోని ఒక ప్రైవేట్ దవాఖానలో మరణించిన విషయం తెలిసిందే. తాజాగా నిఫా కారణంగా మరో మరణం నమోదైంది.పాలక్కాడ్‌లోని మన్నర్కాడ్ ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందితో మరణించాడు. అతడికి నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో నిఫా నిర్ధారణ అయ్యింది. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఆరు జిల్లాల్లో అలర్ట్ ప్రకటించింది. పాలక్కాడ్, మలప్పురం, కోజీకోడ్, త్రిస్సూర్, కన్నూర్, వయనాడ్ జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. నిఘా, నియంత్రణ చర్యలు, కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ముమ్మరం చేశారు మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 675 మంది నిఫా కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. మలప్పురం జిల్లాలో 210, పాలక్కాడ్‌లో 347, కోజీకోడ్‌లో 115, ఎర్నాకులంలో ఇద్దరు, త్రిస్సూర్‌లో ఒకరు ఉన్నారు. మలప్పురంలో ఓ వ్యక్తి నిఫా కారణంగా ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ జిల్లాలో 82 నమూనాలను పరీక్షించగా నెగెటివ్ వచ్చినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇక పాలక్కాడ్‌లో 12 మంది ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 38 మంది రిస్క్ కేటగిరీలో, 139 మంది హైరిస్క్ కేటగిరీలో ఉన్నారని వివరించారు.

# పాకిస్థాన్‌లో ఆకస్మిక వరదలు..

## 116 మంది మృతి.. వందలాది మందికి గాయాలు




**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్**

పొరుగు దేశం పాకిస్థాన్ లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదలకు భారీగా ప్రాణ నష్టం సంభవించింది. జూన్ 26 నుంచి పాక్ అంతటా కురిసిన కుండపోత వర్షాల కారణంగా సంభవించిన వరదలకు 116 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపుగా 253 మంది వరకూ గాయపడినట్లు ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించింది.వర్ష సంబంధిత ఘటనల కారణంగా గత 24 గంటల్లో మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 41 మంది గాయపడినట్లు తెలిపింది. అత్యధికంగా తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో 44 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో 37 మంది, సింధ్ ప్రావిన్స్‌లో 18 మంది, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో 16 మంది మృతిచెందారు. ఈ వర్షాల కారణంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. సుమారు ఐదుగురు గాయపడినట్లు ఎన్‌డీఎంఏ తెలిపింది. మరోవైపు ఆయా ప్రావిన్స్‌లకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ వెదర్ అలర్ట్ జారీ చేసింది. పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో గురువారం వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించొచ్చని హెచ్చరించింది.

# ఇండియన్ ఆర్మీకి మరింత బూస్ట్..

## అమెరికా నుంచి ఆ హెలిక్యాప్టర్ల డెలివరీ




**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్**

భారత ఆర్మీ కి మరింత బూస్ట్ అందనుంది. అమెరికా నుంచి వచ్చేవారం మూడు అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు రానున్నాయి. జూలై 21న ఆ హెలికాప్టర్‌లు మన దేశానికి చేరుకోనున్నాయి. ఆ హెలికాప్టర్‌ల కోసం భారత్ ఎంతో కాలంగా ఎదురుచూస్తోంది. అనివార్య కారణాలవల్ల వాటి డెలివరీ ఆలస్యమైంది. ఆ హెలికాప్టర్‌లను శత్రుసేనలపై దాడులకు, గూఢచర్యానికి రెండు విధాలుగా వినియోగిస్తారు.అమెరికా నుంచి కొత్తగా వస్తున్న ఆ మూడు ఆపాచీ హెలికాప్టర్‌లను పాకిస్థాన్ సరిహద్దుల్లో మోహరించనున్నట్లు భారత రక్షణ శాఖకు చెందిన వర్గాలు తెలిపాయి. ఈ AH-64E అటాక్ హెలికాప్టర్‌లు భారత వాయుసేనకు చెందిన హిండన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ కానున్నాయి. ఇండియన్ ఆర్మీ రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో తొలి అపాచీ స్క్వాడ్రన్‌ను నెలకొల్పిన 15 నెలల తర్వాత ఈ హెలికాప్టర్‌లు భారత్‌కు వస్తున్నాయి. సప్లయ్ చైన్‌లో అంతరాయాలు, అంతర్జాతీయంగా జియోపొలిటికల్ పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఈ అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు చేరుకోవడంలో ఆలస్యం జరిగింది. ఇప్పటికే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో రెండు స్క్వాడ్రన్‌లు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయి. ఒకటి పఠాన్‌కోట్‌లో, మరొకటి జోర్హాట్‌లో పొజిషన్‌లో ఉన్నాయి. కాగా, ఇప్పటికే 2015లో అమెరికా ప్రభుత్వంతో, బోయింగ్‌తో కుదిరిన ఒప్పందం మేరకు భారత వాయుసేన అమెరికా నుంచి 22 అపాచీ హెలికాప్టర్‌లను కొనుగోలు చేసింది. 2020 జూలైలో అమెరికా వాటిని భారత్‌కు డెలివరీ చేసింది. అదే ఏడాది చివరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ వచ్చినప్పుడు మరో 6 అపాచీ హెలికాప్టర్‌ల కొనుగోలుకు సంబంధించి ఒప్పందం కుదిరింది. ఆ 6 హెలికాప్టర్‌లకుగాను ఒప్పందంలో భాగంగా తొలి విడత మూడు హెలికాప్టర్‌లు 2024 మే, జూన్ నెలల్లో భారత్‌కు రావాల్సి ఉంది. కానీ పైన పేర్కొన్న కారణాల రీత్యా వాటి రాక ఆలస్యమైంది.

# 26 మందిని చంపి సంబరాలు చేసుకున్న ఉగ్రవాదులు

## పహల్గాం దాడిపై ప్రత్యక్ష సాక్షి



**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్**

ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మినీస్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై సమీపంలోని అడవిలో నుంచి వచ్చిన ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఈ పాశవిక దాడికి పాల్పడిన ముష్కరుల కోసం దర్యాప్తు బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. ఇక ఈ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది.ఈ దర్యాప్తులో తాజాగా కీలక విషయాలు వెల్లడయ్యాయి. కేసు దర్యాప్తులో భాగంగా ఎన్ఐఏ అధికారులు స్థానికులను, ప్రత్యక్ష సాక్షులను విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పహల్గాం మారణహోమాన్ని కళ్లారా చూసిన ఓ ప్రత్యక్ష సాక్షి దర్యాప్తులో సంచలన విషయాలను వెల్లడించినట్లు ఎన్ఐఏ వర్గాలు తాజాగా తెలిపాయి. బైసరాన్ వ్యాలీలో 26 మందిని పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులు.. దాడి అనంతరం గాల్లోకి కాల్పులు జరిపి సంబరాలు చేసుకున్నట్లు వెల్లడించారు. ఒక వర్గాన్ని మాత్రమే టార్గెట్ చేసి దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షి పేర్కొన్నారు. అంతేకాకుండా పలు కీలక విషయాలు కూడా దర్యాప్తు అధికారులకు చెప్పినట్లు ఎన్ఐఏ వర్గాల ద్వారా తెలిసింది.

# సిరియా ఆర్మీ స్థావరాలపై ఇజ్రాయిల్ దాడి

**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్**

సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఆర్మీ ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిల్ సైన్యం బాబు దాడికి పాల్పడింది. అలాగే దక్షిణ నగరమైన సువేదాలో సిరియా దళాలపై మరిన్ని దాడులు ప్రారంభించింది. ఈ దాడులపై సిరియా రక్షణ మంత్రిత్వశాఖ స్పందించింది. 'దాడులు జరిగే కొన్ని నిమిషాల ముందు మాపై అనేక డ్రోన్లు తిరుగుతున్న శబ్దాన్ని విన్నాము. ఈ డ్రోన్ల దాడిని తిప్పికొట్టడానికి.. రక్షణశాఖ ప్రయత్నించింది. డ్రోన్లవైపు రక్షణ దళాల నుండి కాల్పులు జరిపాయి' అని రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. మరోవైపు ఇజ్రాయిల్ గాజాపై జరిపిన తాజా దాడుల్లో 21 మంది మృతి చెందారు. దక్షిణ గాజాలో వివాదాస్పద అమెరికా ఇజ్రాయిల్ మద్దతుగల జిహెచ్ఎఫ్ ఆహార పంపిణీ కేంద్రంలో 21 మంది మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది.

# 20 హైకోర్టులకు సుప్రీం చీవాట్లు



**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్**

కోర్టుల్లో టాయిలెట్స్ (మరుగుదొడ్లు) కొరతపై నివేదికలు దాఖలు చేయకపోవడంతో 20హైకోర్టులకు సుప్రీంకోర్టు బుధవారం చీవాట్లు పెట్టింది. ఎనిమిది వారాల్లోగా నివేదికలు సమర్పించాలని గడువు విధించింది. చాలా హైకోర్టులు ఇప్పటికీ తమ అఫిడవిట్లు/సమ్మతి నివేదికలు దాఖలు చేయలేదని, ఇది వాటికి చివరి అవకాశమని జస్టిస్ జె.బి.పార్దివాలా, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. గడువులోపల నివేదికలు దాఖలు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ధర్మాసనం హెచ్చరించింది. ఆదేశాలను పాటించడంలో విఫలమైతే.. హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్‌లు వ్యక్తిగతంగా కోర్టులో హాజరుకావాల్సి వుంటుందని స్పష్టం చేసింది. జార?ండ్, మధ్యప్రదేశ్, కోల్‌కత్తా, ఢిల్లీ, పాట్నా హైకోర్టులు మాత్రమే అఫిడవిట్లు దాఖలు చేసినట్లు ధర్మాసనం పేర్కొంది. అయితే దేశంలో 25 హైకోర్టులు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం సరైన పారిశుధ్యం ప్రాథమిక హక్కుగా గుర్తించబడిందని ఈ ఏడాది జనవరి 15న కోర్టు తీర్పునిచ్చింది. అన్ని కోర్టు ప్రాంగణాలు మరియు ట్రిబ్యునల్స్‌లో పురుషులు, మహిళలు, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్‌కి ప్రత్యేక టాయిలెట్ సౌకర్యాల లభ్యత ఉండేలా చూడాలని హైకోర్టులు, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. టాయిలెట్స్ లభ్యతపై నాలుగు నెలల్లోగా స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని కూడా కోరింది. న్యాయవాది రాజీవ్ కలిత దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది.

# రాజా అనుకుంటున్నాడు.. త్వరలో జైలుకెళ్తాడు

## –రాహుల్ గాంధీ



**గౌహతి విశ్వం వాయిస్ న్యూస్**

అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. 'ఆయన రాజా అనుకుంటాడు. కానీ త్వరలో జైలుకు వెళ్తాడు' అని అన్నారు. బుధవారం అస్సాంలోని చాయ్‌గావ్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు రాహుల్ గాంధీ, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడారు. అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మను తీవ్రంగా విమర్శించారు. 'అస్సాం ముఖ్యమంత్రి తనను 'రాజా' అని అనుకుంటున్నారు. కానీ త్వరలోనే ఆయన జైలులో ఉంటారు' అని అన్నారు. రాష్ట్రంలో అవినీతికి సీఎం, ఆయన కుటుంబాన్ని ప్రజలు బాధ్యులుగా చేస్తారని తెలిపారు. 'కాంగ్రెస్ ఆయనను జైలులో పెట్టదు. ప్రజలే ఆయనను జైలులో పెడతారు' అని వ్యాఖ్యానించారు.కాగా, రాహుల్ గాంధీపై సీఎం హిమంత బిస్వా శర్మ ఎదురుదాడి చేశారు. ఆయన గతంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేశారని చెప్పారు. అయితే దేశవ్యాప్తంగా అనేక క్రిమినల్ కేసులు నమోదైన రాహుల్ గాంధీ బెయిల్‌పై బయట ఉన్న సంగతి మరిచిపోయారని ఎద్దేవా చేశారు.

# ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం వైద్యరంగంలో వైఫల్యమే!...


-ప్రజలకు అందని ఉచిత సేవలు
-కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి ఖరీదైన భూములు
-మెడికల్ సీట్ల కోసం లక్షల్లో వసూలు



**విశ్వం వాయిస్ న్యూస్**

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం పేరుతో వైద్యరంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంస్కరణలు సంపూర్ణంగా విఫలమయ్యాయి. పేదలకు ఉచితంగా సేవలందించిన పరిస్థితి దేశంలో ఎక్కడా లేదు. లక్షల రూపాయలు మెడికల్ సీట్ల కోసం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రచురితమైన కథనం ప్రకారం అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాసుపత్రులు ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టగా, అప్పటివరకూ అందిన కొద్దిపాటి సేవలు కూడా దూరమయ్యాయని తేలింది. మెరుగైన సేవలందుతాయని, బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గుతాయని ఊదరగొడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, ఆయా రాష్ట్రాల్లోని బిజెపి, ఇతర పార్టీల నేతృత్వంలోని ప్రభుత్వాల మాటలన్నీ వట్టివేనని తేలిపోయింది. నిరుపేదలైన ప్రజలు వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతుండగా, మధ్యతరగతి ప్రజలు ఉన్న ఆస్తులను అమ్ముకుని రోడ్డునపడుతున్నారు. మన రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ఇప్పటికైనా ఈ విధానాల నుంచి వైదొలగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**న్యూఢిల్లీ :** దేశంలో నయా ఉదారవాద సంస్కరణల అమలు ఇలా ఉంది..కొన్ని ప్రభుత్వ ఆస్పత్రులు చాలా నాసిరకంగా వున్నాయి. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన కోట్లాది రూపాయిల మొత్తానికి అవి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి, ఆ ఆస్పత్రులు వున్న భూముల విలువే కోట్లలో వుంటుంది. దేశవ్యాప్తంగా, అనేక ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారు. ఈ ఆస్పత్రులను మరింత ఆధునీకరించి, వేలాదిమంది డాక్టర్లను తయారుచేసే మెడికల్ కాలేజీలను నిర్మించడం ద్వారా ఆ ప్రైవేటు సంస్థలు మరింత మెరుగైన రీతిలో ఆరోగ్య సంరక్షణా సేవలను ప్రజలకు అందిస్తాయనేది కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల వాదన. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల ఖాళీలను స్పెషలిస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ఉపకరించలేదని తేలిపోయింది.ప్రపంచ బ్యాంక్‌తో సంప్రదించిన తర్వాత భారత ప్రభుత్వం, నీతి ఆయోగ్ 2017లో ఈ సంస్కరణలకు మద్దతిచ్చాయి. 300 లేదా అంతకు తక్కువ పడకలు కలిగిన ఆస్పత్రులను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. ఈ ప్రైవేటు సంస్థలు ఆస్పత్రితోపాటు మెడికల్ కాలేజీలను కూడా నిర్మించాల్సి వుంది. ఈ కాలేజీల ఏర్పాటుకు అయ్యే వ్యయంలో 30 నుండి 40శాతం మొత్తాలను భరిస్తామని 2020లో కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఆయా కాలేజీలను నిర్మించే రాష్ట్రాలు మరో 30-40 శాతాన్ని భరించాల్సి వుంటుందని పేర్కొంది. కాలేజీలు పెట్టిన మొదటి ఐదేళ్లలో వీటి నిర్వహణా వ్యయాలను కేంద్రం, రాష్ట్రం వరుసగా 50శాతం, 25శాతం భరించాలని కూడా సిఫార్సు చేయబడింది. కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాల్లో, ప్రభుత్వం భూమిని మొత్తంగా ప్రైవేటుసంస్థకు దఖలు పరుస్తోంది. అక్కడ ఆస్పత్రిని ఏర్పాటు చేసేందుకయ్యే వ్యయంలో ప్రధాన భాగాన్ని భరిస్తోంది. ఇందుకు అన్ని రాష్ట్రాలు ముందుకు రాలేదు. ప్రధానంగా తమిళనాడు అనేక అభ్యంతరాలను లేవనెత్తింది. ఇంకా ఈ మోడల్‌ను 15 రాష్ట్రాలు ఆమోదించలేదు.ఆరోగ్య సంరక్షణా రంగంలో పిపిపిల చీకటి చరిత్ర.. అన్ని రాష్ట్రాల్లో వైఫల్యమే!కొత్త పిపిపి నమూనాల ప్రకారం ప్రైవేటు కంపెనీలు నిర్వహించే ప్రభుత్వ ఆస్పత్రుల్లో కొన్ని బెడ్‌లను ఉచిత చికిత్సకు కేటాయించాల్సి వుంటుంది. గతంలో జరిగిన అనుభవాలు చూస్తే, భారతదేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ప్రజా సంక్షేమ చర్యలను తప్పనిసరిగా అమలయ్యేలా చూడడంలో విఫలమయ్యాయి.గతంలోని కొన్ని పిపిపి ప్రాజెక్టులు భయంకరమైన వైఫల్యాలను మిగిల్చాయి. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం 2002లో ఎస్కార్ట్స్ హార్ట్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్ భాగస్వామ్యంతో కలిసి కార్డియాక్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. 2017లో చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మళ్లీ దాన్ని వెనక్కి తీసుకుంది. 1953లో, మంగళూరులోని కస్తూరిబా మెడికల్ కాలేజీ (కెఎంసి) విజయవంతమైన పిపిపి ప్రయోగానికి కేంద్రంగా నిలిచింది. ఆ విజయం శాశ్వతంగా నిలిచివుంది. పిపిపిలతో కర్ణాటక ప్రభుత్వ అనుభవాలు చాలా దారుణంగా వున్నాయి. అనేక అవగాహనా ఒప్పందాలను (ఎంఓయు) ప్రభుత్వం రద్దుచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రారుచూర్‌లోని రాజీవ్‌గాంధీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఉదాహరణగా తీసుకుంటే, శతాబ్దం ప్రారంభంలో ఒక పెద్ద ప్రైవేటు ఆరోగ్యసంరక్షణా గ్రూపునకు అప్పగించారు. 2012లో, ప్రభుత్వం దాన్ని వెనక్కి తీసుకుంది. అక్కడ ఆర్థికంగా జరిగిన అవకతవకలతో పాటూ కేవలం 40శాతం బెడ్స్ మాత్రమే ఉపయోగంలో వున్నాయని, పైగా వాటిని కూడా ప్రజలు పూర్తి స్థాయిలో ఉయోగించుకోవడం లేదని వెల్లడవడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. పేదరోగులకు 11శాతం బెడ్స్‌ను మాత్రమే కేటాయించారు. కొత్త వెంచర్లు, పాత ప్రశ్నలు ఈ అనుభవం వున్నప్పటికీ, కర్ణాటక ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మరో పిపిపి నమూనాకు సిద్ధమవడం విచిత్రం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో కొత్తగా 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించడానికి సిద్ధంగా వుంది. అంటే, 9 జిల్లా ఆస్పత్రుల్లో రెండు వేలకు పైగా బెడ్‌లు, వెయ్యి కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే ప్రజాధనం, మార్కెట్ ధర ప్రకారం భూమి విలువ చూస్తే



ఇంకా ఎక్కువ, వీటన్నింటినీ ప్రైవేటు భాగస్వాములకు అప్పగించనున్నారు. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా చెరో 16 పిపిపిలను ప్రకటించాయి. మధ్యప్రదేశ్ 12 పిపిపిలను ప్రకటించింది. ఇదే విధానం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వివిధ అనుభవాలను మిగులుస్తోంది. ఉత్తర ప్రదేశ్‌లోని మూడు పిపిపి మెడికల్ కాలేజీలు పనిచేస్తున్నాయి. అక్కడి ఆదిత్య నాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన ఆదేశాలేంటనేవి బహిరంగంగా అందు బాటులో లేవు. మెడికల్ కాలేజీలు నిర్మించడానికి ప్రభుత్వం ఉచితంగా భూమి ఇచ్చిన కేసుల్లో పూర్వపు ప్రభుత్వ ఆస్పత్రిలోని అన్ని బెడ్‌లు, అలాగే ప్రైవేటు భాగస్వామి కొత్తగా చేర్చే 20శాతం బెడ్‌లు ఇవన్నీ కూడా ఉచిత చికిత్సకు కేటాయించాల్సి వుంది. ఈ ఆదేశాలకు ప్రైవేటు సంస్థలు కట్టుబడక పోతే ఏం జరుగుతుంది? చేపట్టిన సంస్కరణలు విజయవంతమయ్యాయా? లేదా? అనేది చెప్పేందుకు అక్కడి ప్రభుత్వం సంసిద్ధంగా లేదు.ఉచిత చికిత్స వర్సెస్ ఇన్సూరెన్స్ చాలా రాష్ట్రాల్లో ఉచిత ఔట్‌పేషంట్ కన్సల్టేషన్, డయాగసిస్ విభాగాలు పిపిపికే అప్పగించబడ్డాయి. తక్కువ సంఖ్యలోనే బెడ్‌లను కేటాయించడం వల్ల వచ్చిన రోగులు తాము దారిద్ర్య రేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీకి చెందిన వారమేనని రుజువు చేసుకోవాల్సి వస్తుంది. చాలామంది రోగులకు భారీగా ఆస్పత్రి చార్జీల్లో రాయితీలిస్తున్నామని అనేక రాష్ట్రాలు చెప్పుకుంటున్నాయి. కొన్ని కేసుల్లో, బిల్లులు చెల్లించే రోగులకు కూడా రేట్లను క్రమబద్ధీకరించారు, ఇక్కడ పెద్ద ప్రశ్న ఏంటంటే చికిత్స ఆయుష్మాన్ లేదా రాష్ట్ర నిర్దిష్ట బీమా కింద వుంటుందని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఇన్ పేషంట్ చికిత్సకు మాత్రమే బీమా వర్తిసుంది. దీనికి సాధారణంగా నిర్దిష్ట పద్ధతి ప్రమాణాలు వుంటాయి. పైగా దీనికి రూ.5 లక్షల పరిమితి కూడా వుంటుంది.ఉచిత చికిత్స లేని బెంగాల్ పశ్చిమ బెంగాల్‌లో పిపిపి నమూనాలో నాలుగు ఆస్పత్రులు కమ్ మెడికల్ కాలేజీలు నడుస్తున్నాయి. ఎక్కడా ఉచిత చికిత్స లేదు. సెకండరీ చికిత్స, పూర్తి చికిత్స కవరయ్యేలా రాష్ట్ర బీమా పథకం వుంది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల పరిమితి వుంది. కానీ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత చికిత్స అందుబాటులో వున్నట్లైతే ఎవరూ పిపిపి ఆస్పత్రులకు వెళ్లరని ప్రజారోగ్య నిపుణులు చెబుతున్నారు. అధికారిక డేటా ప్రకారం, కీలకమైన సమస్య ఏమిటంటే, ప్రభుత్వ ఆస్పత్రులతో పోల్చుకుంటే ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్య చికిత్స ఆరు రెట్లు వ్యయభరితంగా వుంటుంది. దీనర్థం బీమా లెక్కలన్నీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగానే వుంటాయి. ఈ బీమా పథకాల కోసం ప్రభుత్వాలు ఈ సేవలను ప్రైవేటు ఆస్పత్రుల నుండి కొనుగోలు చేయాల్సి వస్తుంది. అందువల్లే, పలు రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు ఆస్పత్రులకు చెల్లించే బీమా మొత్తాలను ఎగవేస్తున్నాయి. అనేక ప్రైవేటు ఆస్పత్రులు కూడా ప్రభుత్వ బీమా పథకాల కింద చికిత్స చేయడానికి నిరాకరిస్తున్నాయి.గణాంకాలే అసలు కథను చెబుతున్నాయి?డెలివరీ సందర్భాన్ని మినహాయిస్తే మిగిలిన సమయాల్లో ఆస్పత్రిలో చేరాల్సి వస్తే వైద్య చికిత్సకయ్యే వ్యయం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సగటున రూ.4,290గా వుంది. అదే ప్రైవేటు ఆస్పత్రులైతే ఆరు రెట్లు ఎక్కువగా రూ.27,347గా వుందని 2017-18లో ఆరోగ్య వ్యయంపై ఎన్ఎస్ఎస్ఓ నివేదిక తెలియచేస్తోంది. పట్టణ ప్రాంతాల్లో, ఈ గణాంకాలు వరుసగా రూ.4,837, రూ.38,822 (ఎనిమిది రెట్లు ఎక్కువగా)గా వున్నాయి. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ (2019-21) డేటా చూసినట్లైతే, డెలివరీకయ్యే సగటు ఖర్చు ప్రభుత్వ ఆస్పత్రుల (రూ.3,245) కన్నా, ప్రైవేటు ఆస్పత్రుల్లో దాదాపు ఎనిమిది రెట్లు (రూ.24,663) అధికంగా వుంది. భారతదేశంలో వైద్య సంరక్షణ రంగంలో ద్రవ్యోల్బణ రేటు 12నుండి 14శాతం మధ్యన వుందని అంచనా వేయబడింది. ఇది ఆసియాలోనే అత్యధికం. ఆస్పత్రుల్లో ఫీజులు పెద్దగా చెల్లించుకోలేని నిరుపేదవర్గాలకు పిపిపి నమూనాలో వైద్య ఖర్చుల భారం చాలా ఎక్కువగా వుంటోంది.మధ్యప్రదేశ్, గుజరాత్‌లో నిరసనలతో వెనకడుగుమధ్యప్రదేశ్‌లో ప్రజల నుండి తీవ్రంగా నిరసనలు వెల్లువెత్తడంతో జిల్లా ఆస్పత్రులను ప్రైవేటు సంస్థలకు అప్పగించలేకపోయింది. ఈ ఆస్పత్రులను బోధనా కార్యకలాపాల కోసం 'అటాచ్' చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పిపిపి ఆస్పత్రుల్లో చికిత్స ఆయుష్మాన్ రేట్ల ప్రకారం జరగాలని, అది కూడా 75శాతం బెడ్‌లకు జరగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది, రోగులందరికీ ఉచిత చికిత్సనందించే పరిస్థితి లేదు. గుజరాత్‌లో కూడా ప్రజా నిరసనలు వెల్లువెత్తాయి. 300 బెడ్‌ల వైరా జిల్లా ఆస్పత్రిని టారెంట్ గ్రూపునకు అప్పగించాల్సి వుంది. స్థానికులు ఆ మార్పును వ్యతిరేకించడంతో ఆ ఆస్పత్రి ఇంకా ప్రభుత్వ ఆధీనంలోనే వుంది.ఖరీదైన వైద్య విద్య పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్ సీట్లు పెరగవచ్చు, కానీ చాలామంది విద్యార్థులకు ఇవి అందుబాటులోనే వుండవు. యుపి ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో వార్షిక ఫీజు రూ.40వేలుగా వుంది. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో సగటు ఫీజు రూ.12 లక్షలుగా వుంది. బెంగాల్‌లో పూర్తి స్థాయి ప్రైవేటు కాలేజీలు, పిపిపి కాలేజీలు అత్యధిక ఫీజులే వసూలు చేస్తున్నాయి. గణనీయంగా ప్రభుత్వ సాయం అందుకునే పిపిపి కాలేజీలు అధిక ఫీజులు చెల్లించలేని విద్యార్థుల కోసం అధిక నిష్పత్తిలో సీట్లను అట్టిపెట్టాలి కదా? రాష్ట్ర కోటాలో కూడా ప్రభుత్వ కాలేజీ సీట్ల కన్నా ఈ సీట్లుకయ్యే ఖర్చు చాలా ఎక్కువ. ఒక పిపిపి కాలేజీలో, ఎంబిబిఎస్ కోర్సు ఫీజులు 2023లో 50 రాష్ట్ర కోటా సీట్లకు రూ.26.8 లక్షలు చొప్పున వుంది. ప్రభుత్వ కాలేజీల్లో ఎంబిబిఎస్ కోర్సు లకు సగటు ట్యూషన్ ఫీజు రూ.40వేలుగా వుంది. హౌరాలో పిపిపి కాలేజీని నిర్వహిస్తున్న ప్రైవేటు సంస్థ ఒక బ్యాచ్ విద్యార్థుల నుండి ప్రతి ఏడాది దాదాపు రూ.26కోట్లు వసూలుచేస్తోంది. ఆస్పత్రి బెడ్‌లను ఉపయోగించుకున్నందుకు ఏడాదికి దాదాపు రూ.9 కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తోంది. ఇక్కడ చెప్పాలంటే లాభాల మార్జిన్ చాలా ఎక్కువగా వుంది. గుజరాత్‌లో కూడా నాలుగు జిల్లా ఆస్పత్రులను (1150 పడకలకు పైగా) 33ఏళ్ల కాలానికి ఒక రూపాయి చొప్పున ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. మెడికల్ కాలేజీలు నిర్మించేందుకు సాయంగా ప్రభుత్వం దాదాపుగా రూ.290 కోట్లను ఖర్చు పెట్టింది. ఇక్కడ ట్యూషన్ ఫీజులు పెద్ద మొత్తంలో ఆదాయాన్నిస్తాయి. ఈ కాలేజీల్లో మూడు కాలేజీలు మొదటి ఏడాదిలో ట్యూషన్ ఫీజుల ద్వారా దాదాపు రూ.6.5కోట్లు వసూలు చేశాయి. రెండో ఏడాదిలో ట్యూషన్ ఫీజు కింద దాదాపుగా రూ.16కోట్లు వసూలు చేశాయి. గుజరాత్ అదానీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ కోటా సీట్ల కోసం ఏడాదికి రూ.10 లక్షలు చొప్పున చార్జీ చేస్తోంది. మొత్తంగా ఎంబిబిఎస్ కోర్సు కోసం బరోడా, భావనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఫీజులు దాదాపుగా రూ.11 లక్షలుగా వున్నాయి.పిపిపి పిపిటి పిపిటి అంటే పీపుల్ పే ట్వైస్ (రెండుసార్లు ప్రజలు చెల్లించేది). ప్రస్తుత పిపిపి నమూనా సమస్యల్లో ఇదొకటి. ప్రజలు చెల్లించే పన్ను మొత్తాలతో ప్రభుత్వ ఆస్పత్రులను కడుతున్నపుడు ప్రజలు ఒకసారి చెల్లించినట్లే. ఈ ఆస్పత్రులను ప్రైవేటు సంస్థలకు అప్పగించినపుడు తమకు అవసరమైన వైద్య సంరక్షణ కోసం ప్రజలు మరోసారి చెల్లించాల్సి వస్తోంది. ఇక్కడ సార్వజనీన ఉచిత చికిత్స నిలిచిపోయింది. ఒకవేళ బీమా సదుపాయం అందుబాటులో వున్నా దాని కింద ఏ సేవా రాదు.పిపిపి మార్గంలోకి వెళ్లిన రాష్ట్రాలు దీన్ని, ఆరోగ్య సంరక్షణపై అధిక మొత్తంలో పెట్టిన ఖర్చుకు సమాధానంగా చూస్తున్నాయి. చౌకగా ఆరోగ సేవలందించాలన్నది లక్ష్యమైనట్లైతే ప్రస్తుత పిపిపి నమూనా విఫలమైందనే పై ఉదాహరణలు చాటిచెబుతున్నాయి. ఆ ఆస్పత్రులను మళ్లీ వెనక్కి తీసుకుని నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కారుచౌకగా కార్పొరేట్లకు, ప్రైవేటు సంస్థలకు వైద్యరంగాన్ని కట్టబెట్టడం మాని ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులు జనానికి ఉపయోగపడేలా ప్రభుత్వరంగంలోనే వైద్యసేవలందించడం అవసరం.

# మూడేళ్లుగా భార్య రక్తం తాగుతున్న భర్త..

-ప్రెగ్నెంట్ టైంలో కూడా వదలని భర్త



**విశ్వం వాయిస్ న్యూస్**

మధ్యప్రదేశ్లో భయానక ఘటన చోటు చేసుకుంది. దీపా అహిర్వార్.. తన భర్త మహేష్అహిర్వార్ను పెళ్లి చేసుకుంది. ముందు బాగానే ఉన్నా.. కొన్న నెలల తర్వాత భర్త దుర్మార్గం మొదలైంది. వ్యవసాయ కూలీ అయిన మహేష్.. పని చేసి వచ్చాక.. పడుకునే ముందు రోజూ భార్య రక్తం తాగడం మొదలుపెట్టాడు. ఆమె రక్తాన్ని సిరంజితో తీసి.. గ్లాసులో పోసుకుని తాగేవాడు. వద్దంటే.. కొట్టి మరీ.. తను చేయాల్సింది చేసేవాడు. ఇలా మూడేళ్లు సాగింది. ఆ తర్వాత దీప ప్రెగ్నెంట్ అయినా కూడా ఇదే దారుణానికి ఒడిగట్టాడు. దీంతో ఆమె శారీరకంగా, మానసికంగా మరింత బలహీనంగా మారిపోయింది. విషయాన్ని తల్లిదండ్రులకు వివరించింది. వారితో కలిసి పోలీసు కేసు పెట్టేందుకు వెళ్లింది. కానీ వారు ముందుగా పట్టించుకోలేదు.దీంతో శిఖరప్పురియా గ్రామం మొత్తం ఏకమైంది. బాధితురాలి తరపున నిలబడింది. పోలీసు కేసు పెట్టి.. అతన్ని శిక్షించాలని డిమాండ్ చేశారు గ్రామస్తులు. ఆమెకు సపోర్టుగా నిరసన ర్యాలీలు చేపట్టారు. దీంతో హిండోరియా పోలీసులు ఎఫ్ఎఆర్ ఫైల్ చేశారు. ఈ కేసులో మహేష్ తండ్రి, బావ కూడా అరెస్ట్ అయ్యాడు. ఈ ఘటన 2011లో జరగ్గా ప్రస్తుతం మరోసారి వైరల్ అవుతోంది.

# అగని డోలీమోతలు




**విశ్వం వాయిస్ న్యూస్**

నియోజకవర్గంలోని గిరిశిఖర గ్రామాల నుంచి డోలీమోతలు ఆగడంలేదు. గడచిన నెలరోజుల్లో నియోజకవర్గంలో రెండు డోలీమోతలు ఎదురయ్యాయి. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి ఇలాకాలో డోలీమోతలు తరచూ కనిపిస్తుండడం చర్చనీయాంశమవుతోంది. కొదమ పంచాయతీలో కంజుపాకు చెందిన కొండతామర సుందరిని బంధువులు డోలీలో మక్కువ పిహెచ్‌సికి తీసుకొచ్చి అక్కడి నుంచి ఆటోలో సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా సుందరి మార్గమధ్యలో ప్రసవించింది. దీంతో తల్లీబిడ్డలకు ఏరియా ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స చేసిన తర్వాత విజయనగరంలోని ఘోషా ఆసుపత్రికి రిఫర్ చేశారు. సుందరికి రెండో కాన్పు ప్రసవ సమయం కావడంతో నొప్పులు పెరిగాయి. దీంతో బంధువులు గాబరాపడి డోలీలో తీసుకొచ్చారు.

# పది రోజుల శిశువుకు బ్లడ్ క్యాన్సర్..

కారణం తండ్రి

**విశ్వం వాయిస్ న్యూస్**



ఈ స్టోరీ సున్నిత హృదయులను కలవరపెట్టవచ్చు. అప్పుడే పుట్టిన బిడ్డ పూర్తి అనారోగ్యంతో.. తల్లి చేతుల్లో ముద్దుగా లాలించబడాలని.. తండ్రి చేతులు పూర్తి సంరక్షణను అందించాలని.. కోరుకుంటారు. కానీ ఇక్కడ ఈ బేబీకి అంత అదృష్టం లేదు. క్యాన్సర్తో బాధపడుతూ ఐసీయూలోనే మిగిలిపోయింది. కారణం కడుపులో ఉండగా తండ్రి.. తల్లిని మానసికంగా, శారీరకంగా పెట్టిన టార్చర్. ప్రముఖ డాక్టర్ తరంగ్ కృష్ణ ఓ పాడ్కాస్ట్లో ఈ విషయాన్ని చర్చించారు. ప్రెగ్నెంట్ లేడీకి మెంటల్ హెల్త్, హ్యాపీనెస్ ఎంత ముఖ్యమో వివరించాడు.పది రోజుల పాప బ్లడ్ క్యాన్సర్తో బాధపడుతోంది. ఇందుకు మెయిన్ రీజన్ తండ్రే. పాప తల్లి కడుపుతో ఉన్న సమయంలో.. ఎక్స్ట్రా మ్యారిటల్ ఎఫైర్ పెట్టుకున్నాడు భర్త. ఇలా చేస్తున్న విషయం భార్యకు తెలిశాక నిలదీసింది. దీంతో ఆయన కొట్టడం కన్నా మాటలతోనే టార్చర్ పెట్టాడు. నిజానికి యాక్షన్స్ కన్నా వర్డ్స్ ఎక్కువ హర్ట్ చేస్తాయి. ఇక్కడ అదే జరిగింది. ఈ ఎమోషనల్ ట్రామా పూర్తిగా కడుపులో ఉన్న బిడ్డ మీదకు పాస్ అయింది. క్యాన్సర్ అనేది క్రెయిన్పై ఉండే దీర్ఘకాలిక స్ట్రెస్ నుంచి పుడుతుంది. కడుపులో ఉన్న పాపకు ఒత్తిడి పెరిగిపోయి.. క్యాన్సర్గా మారింది. భూమి మీదకు వచ్చిన కొద్ది రోజులకే నరకం చూస్తోంది.

# బిజినెస్

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..

**సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు**




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు.డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ (%ాజూవఅూ×%)' సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది.

## వేగంగా విస్తరిస్తున్న భారత ఈవీ కార్ల మార్కెట్..

**-2028 నాటికి 7శాతం దాటనున్న వాటా..!**

భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నది. సరఫరా గొలుసులోని, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌కు సంబంధించిన సమస్యలు సకాలంలో పరిష్కరించగలిగితే 2028 ఆర్థిక సంవత్సరానికి భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల వాటా 7శాతాన్ని దాటుతుందని ఓ నివేదిక పేర్కొంది. అమెరికన్ ఈవీ కంపెనీ టెస్లా భారత్లోకి ప్రవేశించినట్లు అధికారికంగా ప్రకటించిన కేర్ ఏజ్ అడ్వైజరీ ఈ నివేదికను విడుదల చేసింది. గత కొద్దిరోజులుగా భారత్‌లోని ఎలక్ట్రికల్ కార్ల అమ్మకాల్లో విపరీతంగా పెరుగుతున్నది. నివేదిక ప్రకారం.. 2021 ఆర్థిక సంవత్సరంలో 5వేల యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2025 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య 1.07లక్షలు దాటింది. అయితే, ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలకే ఇప్పటికీ ఈవీ మార్కెట్‌లో పెద్ద వాటా ఉన్నది. పరిశ్రమకు లభిస్తున్న మద్దు కారణంగా




ఫోర్ వీలర్స్ విభాగం సైతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ సమస్యలు పరిష్కరించగలిగితే భారత్‌లో ఈవీ అమ్మకాలు 2028 ఆర్థిక సంవత్సరానికి 7శాతం దాటే అవకాశం ఉంటుందని కేర్‌ఏజ్ సీనియర్ డైరెక్టర్ తన్వి షా పేర్కొన్నారు. కొత్త మోడల్స్, చార్జింగ్ మౌలిక సదుపాయాల పెరుగుదల, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద బ్యాటరీ స్థానికీకరణ కారణంగా భారత్‌లో ఈవీ రంగానికి గొప్ప అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఫేమ్-3, అధునాతన బ్యాటరీల కోసం పీఎల్ఐ పథకం, బ్యాటరీ ముఖ్యమైన ఖనిజాలపై కస్టమ్ సుంకం మినహాయింపు వంటి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా సరఫరాలో గొలుసు బలోపేతమయ్యేందుకు, ఖర్చులు తగ్గించేందు సహాయపడనున్నాయి. ఈవీలు ఎదుర్కొంటున్న పెద్ద సవాల్ పబ్లిక్ చార్జింగ్ మౌలిక సదుపాయాలు లేకపోవడం. ప్రస్తుతం చార్జింగ్ మౌలిక సదుపాయాలు పెరుగుతున్నాయి. 2022 నాటికి భారత్‌లో 5,151 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఉండగా.. 2025 ప్రారంభానికి ఈ సంఖ్య 26వేలు దాటింది. ఈ వృద్ధి రేటు ఏటా 72 శాతానికి పైగా ఉంది. మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు ప్రోత్సాహకాలు (భూమి, సబ్సిడీ) ఇస్తున్నాయి. అలాగే, మున్సిపల్ కార్పొరేషన్లు ఇప్పుడు నివాస, వాణిజ్య ప్రాజెక్టుల్లోననూ ఈవీ పార్కింగ్స్‌ను తప్పనిసరి చేస్తున్నాయి. దాంతో వాహనదారుల ఆందోళనలు కొంత వరకు తగ్గుతున్నాయి.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధర..

బంగారం ధర మళ్లీ లక్ష రూపాయలకు చేరువ అవుతోంది. గత వారంలో 98 వేలకు దగ్గర్లో ఉన్న పది గ్రాముల బంగారం ప్రస్తుతం తిరిగి లక్ష రూపాయలు చేరువ అయింది. ఈ నేపథ్యంలో (జులై 16న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 99, 760కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 91, 440కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.140 వరకు తగ్గింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 99, 910కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 91, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99, 760కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 91, 440కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న



బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 99, 760, రూ. 91, 440
విజయవాడలో రూ. 99, 760, రూ. 91, 440
ఢిల్లీలో రూ. 99, 910, రూ. 91, 590
ముంబైలో రూ. 99, 760, రూ. 91, 440
వడోదరలో రూ. 99, 810, రూ. 91, 490
కోల్‌కతాలో రూ. 99, 760, రూ. 91, 440
చెన్నైలో రూ. 99, 760, రూ. 91, 440
బెంగళూరులో రూ. 99, 760, రూ. 91, 440
కేరళలో రూ. 99, 760, రూ. 91, 440
పుణెలో రూ. 99, 760, రూ. 91, 440

**ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)**

హైదరాబాద్‌లో రూ. 1, 24, 900
విజయవాడలో రూ. 99, 890, రూ. 91, 560
ఢిల్లీలో రూ. 1, 14, 900
చెన్నైలో రూ. 1, 24, 900
కోల్‌కతాలో రూ. 1, 14, 900
కేరళలో రూ. 1, 24, 900
ముంబైలో రూ. 1, 14, 900
బెంగళూరులో రూ. 1, 14, 900
వడోదరలో రూ. 1, 14, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 14, 900

## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల..
## నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా జో రూట్.. బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..!

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇంగ్లండ్ స్టార్ బ్యాట్స్‌మెన్ జో రూట్ ఐసీసీ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక టాప్ టెన్‌లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉన్నారు. లార్డ్స్ టెస్టులో వీరోచితంగా పోరాటం చేసిన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 34వ స్థానానికి చేరుకున్నాడు. లార్డ్స్‌లో భారత్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లిష్ ప్లేయర్ జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో 104, రెండో ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేయడంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 888 పాయింట్లు ఉన్నారు. ఇక మరో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ రెండుస్థానాలు దిగజారి మూడోస్థానానికి పడిపోయాడు.న్యూజిలాండ్ సీనియర్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ రెండోస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇక టీమిండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా ఆరు, శ్రీలంక ప్లేయర్ కమిందు మెండిస్ ఏడు,



టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఎనిమిది, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొమ్మిదో స్థానాల్లో ఉన్నారు. పంత్ ఒక స్థానం, గిల్ మూడుస్థానాలు దిగజారాడు. ఇక పదో స్థానంలో ఇంగ్లండ్ ప్లేయర్ జేమీ స్మిత్ పదో స్థానంలో నిలిచాడు. అయితే, లార్డ్స్‌లో 72 పరుగులు, 61 నాటౌట్‌గా నిలిచిన జడేజా ఐదు స్థానాలు ఎగబాకి 34వ స్థానానికి చేరుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 100, సెకండ్ ఇన్నింగ్స్‌లో 39 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ కూడా ఐదు స్థానాలు ఎగబాకి 35వ స్థానంలో ఉన్నాడు. లార్డ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులకు ఐదు వికెట్లు సాధించి, బ్యాట్స్‌మెన్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలువడంతో రెండుస్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ టీమిండియా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఖాతాలో 901 పాయింట్లు ఉన్నాయి. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబాడా రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్ గణనీయంగా ఎగబాకి ఆరు స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమంగా ఆరో స్థానానికి చేరుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో 62 వికెట్లు 16.53 సగటుతో వికెట్లు తీసిన బోలాండ్.. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమర్స్ జార్జ్ లోహ్మాన్, సిడ్నీ బార్న్స్ మాత్రమే మెరుగైన సగటుతో వికెట్లు పడగొట్టారు. ఇప్పటికే టాప్-10లో ఆస్ట్రేలియా ప్లేయర్లు పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్, నాథన్ లియాన్, మిచెల్ స్టార్క్‌లతో ఐసీసీ ర్యాంకింగ్స్ టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నాడు. 1958లో ఇంగ్లండ్ జట్టు టాప్ 12లో ఆరుగురు బౌలర్లు ఉండగా.. తాజాగా ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఇక టీమిండియా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ 58వ స్థానం నుంచి 46వ స్థానానికి చేరుకున్నాడు.

# స్పోర్ట్స్

## ఇంగ్లండ్ జట్టుకు షాక్..

**రెండు పాయింట్లు కోత..మ్యాచ్ ఫీజులో 10శాతం జరిమానా..!**




ఇంగ్లండ్ జట్టుకు షాక్ తగిలింది. భారత్‌తో లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో విజయం సాధించిన విషయం తెలిసిందే. దాంతో ఐసీసీ ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్‌లో ఒక స్థానం దిగజారి మూడోస్థానానికి చేరుకుంది. లార్డ్స్ టెస్టు మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ రెండు పాయింట్లు కోత విధించింది. అలాగే, బెన్ స్టోక్స్ నేతృత్వంలోని జట్టుకు మ్యాచ్ ఫీజులో 10శాతం జరిమానా విధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 పాయింట్ల తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఇంగ్లండ్‌కు ఈ జరిమానా విధించారు. ఇంగ్లిష్ జట్టు నిర్ణీత సమయంలో రెండు ఓవర్లు తక్కువగా బౌలింగ్ చేసినందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం భారత జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్నది. ఐసీసీ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. కనీస ఓవర్ రేటుకు సంబంధించిన సెక్షన్ 2.22 ప్రకారం ఆటగాళు నిర్ణీత సమయానికి కంటే తక్కువ బౌలింగ్ చేస్తే ప్రతి ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 5శాతం జరిమానా విధించినట్లు ఐసీసీ పేర్కొంది.అంతే కాకుండా ఐసీసీ ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్‌లో ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ తగ్గిస్తారు. ఇంగ్లండ్ రెండు ఓవర్లు ఆలస్యంగా బౌలింగ్ చేసినందున ఇంగ్లండ్ జట్టుకు రెండు పాయింట్లు కోత విధించారు. దాంతో పాయింట్లు 24 నుంచి 22కు తగ్గాయి. పాయింట్స్ శాతం 66.67శాతం నుంచి 61.11 శాతానికి తగ్గింది. ఈ పరిణామంతో శ్రీలంక జట్టుకు ఊరట దక్కింది. 66.67 పాయింట్ల శాతంతో ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి రెండోస్థానంలోకి చేరుకుంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో గెలిచిన తర్వాత ఆస్ట్రేలియా వందశాతం పాయింట్లతో WTC పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

## కన్నడ క్రికెటర్ కు జాక్‌పాట్..

**మహారాజా ట్రోఫీలో అత్యధిక ధరకు అమ్ముడైన ఆటగాడు**

ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడి మంచి ప్రదర్శన కనబరిచిన కర్ణాటక ఆటగాడు దేవ్ దత్ పడిక్కల్ ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. గాయం కారణంగా ఐపీఎల్ నుంచి మధ్యలోనే తప్పుకున్న దేవ్ దత్ పడిక్కల్, ఇప్పుడు మహారాజా ట్రోఫీ టీ20 కోసం రెడీ అయ్యాడు. యువ ఆటగాళ్లపై జట్లు భారీగా పెట్టుబడి పెడుతున్న ఈ టోర్నీలో పడిక్కల్‌కు జాక్‌పాట్ తగిలింది. ఈసారి జరిగిన వేలంలో అతడు హిస్టరీ క్రియేట్ చేశారు. గతేడాది రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన దేవ్ దత్



పడిక్కల్‌ను ఈ ఏడాది ఆర్‌సీబీ కొనుగోలు చేసింది. అక్కడ పడిక్కల్ తన సత్తా చాటడంతో, అది మహారాజా ట్రోఫీ వేలంలో అతడికి బాగా కలిసొచ్చింది. కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 15న జరిగిన మహారాజా ట్రోఫీ వేలంలో పడిక్కల్ అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు సృష్టించారు. ఐపీఎల్‌లో ఆర్‌సీబీ అతడిని రూ.3.20 కోట్లకు కొనుగోలు చేయగా, ఇప్పుడు హుబ్లీ టైగర్స్ జట్టు పడిక్కల్‌ను ఏకంగా రూ.13.20 లక్షలకు కొనుగోలు చేసింది. ఇది మహారాజా ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక ధర. పడిక్కల్ తర్వాత మరో కన్నడిగ ప్లేయర్ మనీష్ పాండేను మైసూర్ వారియర్స్ జట్టు రూ.12.20 లక్షలకు కొనుగోలు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన అభినవ్ మనోహర్ను హుబ్లీ టైగర్స్ జట్టు రూ.12.20 లక్షలు వెచ్చించి దక్కించుకుంది. స్పిన్నర్ శ్రేయస్ గోపాల్ను మంగళూరు డ్రాగన్స్ జట్టు రూ.8.60 లక్షలకు కొనుగోలు చేసింది. మహారాజా ట్రోఫీలో స్థానిక ఆటగాళ్లను ప్రోత్సహించే ఉద్దేశంతో ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టారు. ప్రతి ఫ్రాంచైజీ జట్టులో తప్పనిసరిగా ఇద్దరు స్థానిక ఆటగాళ్లు ఉండాలి.

# టాలీవుడ్ హీరోలపై జెనీలియా ప్రశంసల వర్షం..

## ఎన్టీఆర్ టాలెంట్ చూసి షాక్



బాయ్స్' సినిమాతో తెలుగు సినీ ప్రపంచంలో అడుగుపెట్టి, 'బొమ్మరిల్లు' హాసినిగా ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అందాల తార జెనీలియా. బొమ్మరిల్లు చిత్రం ఆమెని తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గర చేసింది. 'సత్యం', 'సై', 'హ్యాపీ' వంటి చిత్రాలలో నటనపరంగా ఎంతగానో ఆకట్టుకుంది. ఆ తరువాత 'ఢీ', 'రెడీ', 'కొత్త బంగారు లోకం' వంటి హిట్ చిత్రాల్లో నటించిన జెనీలియా, తన కెరీర్ పీక్‌లో ఉండగానే సినిమాలకు గుడ్‌బై చెప్పేసి వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చింది. 2012లో వచ్చిన 'నా ఇష్టం' సినిమా తర్వాత వెండితెరకు దూరమైంది. బాలీవుడ్ నటుడు రితీష్ దేశ్‌ముఖ్‌ను పెళ్లి చేసుకుని కొన్నేళ్ల పాటు వైవాహిక జీవితానికి ఎక్కువ ప్రధాన్యత ఇచ్చింది. ఇప్పుడు తిరిగి నటనపై దృష్టి పెట్టింది. ఇటీవల అమీర్ ఖాన్‌తో కలిసి 'సితారే జమీన్ పర్' అనే చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన జెనీలియా, ప్రస్తుతం 'జూనియర్' అనే సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆమె ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటి నుంచి నేను ప్రాధాన్యత ఉన్న పాత్రలకే సైన్ చేస్తాను. అవసరమైతే ఆ పాత్రల కోసం ఆడిషన్స్ ఇచ్చేందుకు కూడా సిద్ధం అంటూ జెనీలియా పేర్కొంది. ఇండస్ట్రీలోకి రావడం బొమ్మరిల్లులో హాసినిగా, హ్యాపీలో మధుమతిగా పాత్రలు చేయడం, ప్రేక్షకుల నుంచి విశేషమైనటువంటి అభిమానాలు పొందడం నాకు ఒక డ్రీమ్ లాగా అనిపిస్తుంది. ఇక టాలీవుడ్ హీరోలు రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ నా ఫ్రెండ్స్. చాలా అద్భుతమైన ప్రతిభ ఉన్న హీరోలు వారు. ఇప్పుడు వారిని సూపర్ స్టార్స్ గా చూస్తుంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది. ఎన్టీఆర్ చాలా గొప్ప నటుడు. మూడు పేజీల డైలాగ్ కూడా ఒకేసారి చెప్పేస్తాడు. అలాంటి నటుడిని ఇంతవరకు చూడలేదు. ఇక రామ్ చరణ్ కూడా అద్భుతమైన నటుడు అని ప్రశంసించిన జెనీలియా.. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో అద్భుతంగా ప్రదర్శన కనబరిచినట్టు పేర్కొంది. ఇక అల్లు అర్జున్‌లో మంచి ఎనర్జీ ఉంటుందని స్పష్టం చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇక రితేష్ తో మజిలీ రీమేక్ చేశాను. అది అద్భుతమైన విజయాన్ని ఇచ్చింది. మరో మంచి లవ్ స్టోరీ కుదిరితే సినిమా చేయాలని ఆలోచన అయితే ఉంది అని పేర్కొంది జెనీలియా.



# మరో 30 రోజుల్లో 'వార్ 2'..

## కొత్త పోస్టర్ పంచుకున్న ఎన్టీఆర్

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, టాలీవుడ్ సంచలనం ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ చిత్రం 'వార్ 2' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనుండగా, ఎన్టీఆర్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 30 రోజులే ఉందని తెలుపుతూ.. కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా ఈ పోస్టర్‌ను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు నటుడు ఎన్టీఆర్. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. కియార అద్వానీ కథానాయికగా నటిస్తుంది.

# రష్మిక మందన్నా 'ది గర్ల్‌ఫ్రెండ్' నుంచి 'నదివే' మ్యూజిక్ వీడియో విడుదల




ఛావా, కుబేర సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకున్న నేషనల్? క్రష్? రష్మిక మందన్నా ప్రస్తుతం ఓ లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' . ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ నటుడు దీక్షిత్ శెట్టి ఇందులో కథానాయకుడిగా నటిస్తుండగా గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌ని చిత్రబృందం తాజాగా షురూ చేసింది. ఈ క్రమంలోనే మువీ నుంచి ఫస్ట్ సింగిల్ 'నదివే' వీడియో ను విడుదల చేశారు మేకర్స్. రాకేందు మౌళి సాహిత్యం అందించిన ఈ పాటను హేషమ్ అబ్దుల్ వహాబ్ పాడడంతో పాటు కంపోజ్ చేశాడు.



# ప్యారడైజ్'లో నాయికగా భాగ్యశ్రీ బోర్సే

పస్తుతం ఇండస్ట్రీలో లక్కీయెస్ట్ హీరోయిన్ ఎవరంటే అందరూ ఠక్కున భాగ్యశ్రీ బోర్సే పేరే చెబుతున్నారు. 'మిస్టర్ బచ్చన్'తో తెలుగులో అరంగేట్రం చేసిందీ భామ. ఆ సినిమా పెద్దగా ఆడకపోయినా ఈ అమ్మడికి మాత్రం కావాల్సినంత గుర్తింపు దక్కింది. చూడగానే ఆకట్టుకునే చక్కటి రూపం, స్క్రీన్‌ప్రజెన్స్‌తో ఈ మరాఠీ సుందరి యువత హృదయాల్ని గెలుచుకుంది. ఇప్పుడీ సొగసరి విజయ్ దేవరకొండ సరసన 'కింగ్‌డమ్'తో పాటు రామ్ సరసన 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రంలో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం నాని 'ప్యారడైజ్' చిత్రంలో కూడా భాగ్యశ్రీబోర్సే కథానాయికగా ఖరారైందని తెలిసింది. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. 'ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెల్లి నడిచే శవాల కథ..' అనే సంభాషణతో విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచింది. సికింద్రాబాద్ నేపథ్యంలో పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. కొద్దిరోజులుగా కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం భాగ్యశ్రీ బోర్సేను దాదాపుగా ఓకే చేసిందని ఫిల్మ్‌నగర్ టాక్. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## స్టైండింగ్ లుక్ లో అదరగొడుతున్న అనన్య పాండే

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com